జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
జనం రిపోర్టర్
ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.
అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు
సంప్రదించండి: 9398 15 6948

సంపుటి : 01 సంచిక : 145 సంపాదకులు : సిరిశాల సురేష్ కుమార్ పేజిలు : 8, వెల రూ. 5, శుక్రవారం- 13 - సెప్టెంబర్ - 2024
Publisher from Srikakulam: circulated at vijayanagaram Visakhapatnam East Godavari West Godavari Krishna gunturu Prakasam Kurnool Nellore Chittoor Kadapa ananthapuram Hyderabad

## హరీశ్‌రావు అరెస్ట్..

### సీపీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత



అరికెపూడి గాంధీ అనుచరులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ..

అరెస్టు చేయకపోతే కోర్టుదాకా వెళ్తామని బీఆర్‌ఎస్ నేతలు చెబుతున్నారు.

మా బీఆర్‌ఎస్ హయాంలో ఎప్పుడైనా ఇలాంటి దాడులు జరిగాయా?.

అరెస్టు చేయకపోతే కోర్టుదాకా వెళ్తామని బీఆర్‌ఎస్ నేతలు చెబుతున్నారు.

హైదరాబాద్ : భాగ్యనగరం సాక్షిగా అధికార కాంగ్రెస్, విపక్ష బీఆర్‌ఎస్ మధ్య మాటల మంటలు రేగుతున్నాయి. ఈ క్రమంలో సైబరాబాద్ సీపీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. అరికెపూడి గాంధీ అనుచరులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ.. సీపీ కార్యాలయం ఎదుట బీఆర్‌ఎస్ నేతలు నిరసనలు తెలిపారు. న్యాయం చేసేవరకు సీపీ ఆఫీస్‌ను వదిలేది లేదని అక్కడే బైటాయించారు. చివరికి బీఆర్‌ఎస్ నేతలు హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డితో పాటు పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకొని శంషాబాద్ పీఎస్‌కు తరలించారు. అయితే ఇవాళ మధ్యాహ్నం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని అదుపులోకి తీసుకున్నారు. ఆయన్ని విడుదల చేయడంపై బీఆర్‌ఎస్ నేతలు అభ్యంతరం చెబుతున్నారు. ఆయనపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఏచూరి మరణం పేద, కార్మిక వర్గాలకు తీరని లోటు : పవన్ కల్యాణ్

వామపక్ష యోధుడు సీతారాం ఏచూరి ఆత్మకు శాంతి చేకూరాలని ,

ప్రజల కోసం రాజీలేని పోరాటం చేశారని జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు.



అమరావతి : సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి

## లౌకిక వాదానికి తీరని లోటు: కేసీఆర్

ఏచూరి మరణం కార్మిక లోకానికి, లౌకిక వాదానికి తీరని లోటన్నారు.

రాజకీయాల్లో ఏచూరి ఎంతో హుందాగా ఉండేవారని గుర్తుచేశారు

ప్రజా సమస్యలు, దేశ సమస్యలను ప్రస్తావన చేసే ఒక గొంతు మూగబోయిందన్నారు.



# సీఎం చంద్రబాబుకు చెక్కుల అందజేత


1 రెడ్డి ల్యాబ్స్ 5 కోట్లు, ఆంధ్ర షుగర్స్ 2 కోట్లు

1 సీఎం రిలీఫ్ ఫండ్‌కు 22 లక్షలు

1 ఏఎంఆర్ కోటి విరాళం

1 రూ.22 లక్షల చెక్కును ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు బుధవారం సీఎంకు అం దించారు.

1 అమరావతి సచివాలయంలో సీఎం చంద్రబాబును కలిసి విరాళాల చెక్కులు అందజేశారు.



అమరావతి, సెప్టెంబరు : రాష్ట్రంలో వరద బాధితుల సహాయార్ధం ఏఎంఆర్ గ్రూప్ చైర్మన్ ఎ.మహేష్‌రెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధికి కోటి రూపాయల విరాళం ఇచ్చారు. గురువారం అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన మహేశ్వరరెడ్డి, రూ.కోటి చెక్కును



అందజేశారు.వరద బాధితుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి దాతలు భారీగా విరాళాలు అందిస్తున్నారు. పలువురు పారిశ్రామికవేత్తలు, సినీనటులు, రాజకీయ నాయకులు గురువారం అమరావతి సచివాలయంలో సీఎం చంద్రబాబును కలసి విరాళాల చెక్కులు అందజేశారు.

## రాజీనామాకు సిద్ధమే



ప్రజల కోసం అవసరమైతే సీఎం పదవి నుంచి వైదొలుగుతా

జూనియర్ డాక్టర్లతో చర్చల కోసం రెండు గంటలు వేచిచూశా

అయినా వారి నుంచి స్పందన లేదు

ప్రతిష్ఠంభన కొనసాగుతున్నందుకు ప్రజలకు క్షమాపణ చెబుతున్నా

బెంగాల్ సీఎం మమతా బెనర్జీ

కోల్‌కతా, సెప్టెంబర్ 12: బెంగాల్‌లో ప్రభుత్వం, జూనియర్ డాక్టర్ల మధ్య ప్రతిష్ఠంభనకు గురువారం కూడా తెరపడలేదు.

## ఏపీ సెక్రటేరియట్‌కు కేంద్ర బృందాలు... సీఎం చంద్రబాబుతో భేటీ



ఏపీలో భారీ వర్షాలతో రూ. 6, 882 కోట్ల మేర నష్టం వాటిల్లిందని

భారీగా ఆస్తి నష్టం జరిగిందనే విషయాన్ని కేంద్ర బృందాలకు సీఎం

రైతుల భాగస్వామ్యంతో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుపై కసరత్తు

## శానిటేషన్‌పై మంత్రి నారాయణ కీలక ఆదేశాలు



వరద ప్రాంతాల్లో సాధారణ పరిస్థితి వస్తుందని మంత్రి నారాయణ

జగన్ రెడ్డికి 11 సీట్లు ఎందుకిచ్చామా అని ప్రజలు బాధపడుతున్నారు.

వైసీపీ ప్రభుత్వంలో ఐదేళ్లలో వందల కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడ్డాడు.

అన్ని డివిజన్లలో శానిటేషన్ ప్రక్రియ దాదాపు పూర్తి కావస్తుందని అన్నారు

విజయవాడ: వరద ప్రభావిత ప్రాంతాల్లో చేపట్టిన శానిటేషన్ పనులపై సంబంధిత అధికారులకు మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యేలు బోండా ఉమామహేశ్వరరావు, కొలికపూడి శ్రీనివాసరావుతో కలిసి మంత్రి నారాయణ ఈరోజు(గురువారం) వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. పాయకాపురం, ఉడా కాలనీ, జర్నలిస్టు కాలనీ, కండ్రిక, ఆంబాపురంలో బాధితులను పరామర్శించి వారికి అందుతున్న సహాయక చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు.

### సీఎం రిలీఫ్ ఫండ్‌కు చెక్కులు ఇచ్చేందుకు విజయవాడకు సినీ బృందం

పలు ప్రాంతాల్లో స్వల్పంగా ఉన్న వరద

## ఏచూరి సమర్ధ పార్లమెంటేరియన్‌గా ప్రజల మనసుల్లో నిలిచిపోతారు : ప్రధాని మోదీ



ఏచూరి కుటుంబసభ్యులు, ఆయన అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని ప్రధాని మోదీ

2005 నుంచి 2014 వరకూ ఆయన పార్లమెంట్‌లో తనతో ఉన్నారని గుర్తుచేసుకున్నారు.

గొప్ప పార్లమెంటేరియన్‌గా ఆయన దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారని

సీపీఎం ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ మాజీ ఎంపీ సీతారాం ఏచూరి మరణం పట్ల ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం తెలిపారు. ఏచూరి వామపక్ష ఉద్యమానికి దిక్సూచీ వంటి వారని, ఆయన సామర్థ్యం,

## సీజేఐ ఇంట ప్రధాని మోదీ.. రేగిన వివాదం

1 సీజేఐ ఇంటికి ప్రధాని మోదీ వెళ్లడంతో న్యాయవ్యవస్థ నిష్పక్షపాతంపై ప్రజల్లో సందేహాలు వ్యక్తమయ్యే

1 గణపతి పూజా వేడుకల్లో మాత్రమే ప్రధాని మోదీ పాల్గొన్నారని స్పష్టం

1 పిటిషన్ విచారణకు వచ్చే సమయంలో సుప్రీంకోర్టు ధర్మాసనం నుంచి తప్పుకోవాలని సీజేఐకి



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12: న్యూఢిల్లీలోని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి. వై. చంద్రచూడ్ నివాసంలో జరిగిన గణపతి వేడుకల్లో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. దీనిపై మహారాష్ట్రకు చెందిన శివసేన పార్టీ ఎంపీ సంజయ్ రౌత్ స్పందించారు. సీజేఐ ఇంటికి ప్రధాని మోదీ వెళ్లడంతో న్యాయవ్యవస్థ నిష్పక్షపాతంపై ప్రజల్లో సందేహాలు వ్యక్తమయ్యే అవకాశముందని ఆయన వ్యాఖ్యానించారు. రాజకీయ నాయకుడితో రాజ్యాంగ సంరక్షకుడు సమావేశం కావడం ప్రజల్లో అనుమానాలకు తావిస్తుందన్నారు. ఈ వ్యాఖ్యలతో సీజేఐ నివాసానికి ప్రదాని మోదీ వెళ్లడం వివాదాస్పదంగా మారింది. శివసేన ఎంపీ వ్యాఖ్యలపై బీజేపీ స్పందించింది.

## రేవంత్.. ప్రజలకు మీరిచ్చే సందేశం ఏంటి..?




హైదరాబాద్: బీఆర్‌ఎస్ యంగ్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వర్సెస్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్లతో గ్రేటర్ హైదరాబాద్‌లో ఒక్కసారిగా పొలిటికల్ హీట్ పెరిగిపోయింది. దమ్ముంటే కాస్కో అని ఒకరు అంటే.. తేల్చుకుందాం రా అని ఇంకొకరు అంటున్న పరిస్థితి. ఈ మాటల తూటాలతో ఇద్దరి వ్యక్తుల మధ్య నెలకొన్ని ఈ రచ్చ బీఆర్‌ఎస్ వర్సెస్ కాంగ్రెస్ పార్టీల మధ్య గొడవగా మారిపోయింది. అక్కడితో ఆగని ఇరువురూ.. ఒకరిపై ఒకరు రాయలేనంతగా తిట్టిపోసుకున్నారు. కౌశిక్ ఓ బ్రోకర్ అని.. దమ్ముంటే బయటికి రా అంటూ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి మరీ సవాల్ చేశారు

-దమ్ముంటే బయటికి రా అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి మరీ సవాల్ చేశారు

-ఈ వ్యవహారంతో ఒక్కసారిగా ఇది కాస్త బర్నింగ్ టాపిక్ అయ్యింది.

-దమ్ముంటే కాస్కో అని ఒకరు అంటే.. తేల్చుకుందాం రా అని ఇంకొకరు అంటున్న పరిస్థితి

-ఏబీఎన్ వేదికగా రేవంత్ సర్కార్‌పై హరీశ్‌రావు కన్నెర్రజేశారు.

## ఏచూరి మరణం పేద, కార్మిక వర్గాలకు తీరని లోటు : పవన్ కల్యాణ్

మొదటి పేజి తరువాయి

సీతారాం ఏచూరి మరణం పేద, కార్మిక వర్గాలకు తీరని లోటు ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ మాజీ సీజేఐ ఎన్వీ రమణ , మంత్రి నారా లోకేష్ అన్నారు. వామపక్ష యోధుడు సీతారాం ఏచూరి ఆత్మకు శాంతి చేకూరాలని , ఆయన ప్రతీ అడుగు పేదలు, పీడితులు, కార్మికుల పక్షాన వేశారని తెలిపారు. ఎమర్జెన్సీ సమయంలో హక్కుల కోసం బలంగా పోరాడాడని గుర్తు చేశారు. రాజ్యసభ సభ్యుడిగా ఎన్నో ప్రజా సమస్యలను సభ ముందుకు తీసుకొచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా ఏచూరి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఏచూరి మరణం తీవ్ర విషాదం నింపిందని లోకేష్ పేర్కొన్నారు. ప్రజాపోరాట యోధుడిని కోల్పోయామని వెల్లడించారు. ఏచూరి అవిశ్రాంత పోరాట యోధుడని, ప్రజల కోసం రాజీలేని పోరాటం చేశారని జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. ప్రతిపక్షాల ఐక్యతకు కృషి చేసిన జాతీయ నాయకుడు ఏచూరి అని పేర్కొన్నారు.

## ఏచూరి సమర్ధ పార్లమెంటేరియన్‌గా ప్రజల మనసుల్లో నిలిచిపోతారు : ప్రధాని మోదీ

మొదటి పేజి తరువాయి

వాగ్ధాటి పార్టీలకు అతీతంగా అందరినీ ఆకట్టుకునేదని అన్నారు. గొప్ప పార్లమెంటేరియన్‌గా ఆయన దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారని కొనియాడారు. ఏచూరి కుటుంబసభ్యులు, ఆయన అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. కాగా, సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణ వార్త తనను కలిచివేసిందని రాజ్యసభ ఎంపీ, సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ చీఫ్ కపిల్ సిబల్ విచారం వ్యక్తం చేశారు. ఏచూరి తనకు వ్యక్తిగతంగా మంచి స్నేహితుడని, తాము సుదీర్ఘకాలం ప్రయాణించామని చెప్పారు. 2005 నుంచి 2014 వరకూ ఆయన పార్లమెంట్‌లో తనతో ఉన్నారని గుర్తుచేసుకున్నారు. తాము ఎన్నో అంశాలపై చర్చించి పరిష్కరించేవారమని అన్నారు. తమ మధ్య కొన్ని అంశాల్లో అభిప్రాయ బేధాలున్నా ఏచూరి మాత్రం మనసులో ఏం పెట్టుకోకుండా ఉండేవారని, ఆయన ఎన్నడూ ఆగ్రహం కనబరిచేవారు కాదని చెప్పారు. పార్లమెంట్‌లో ఏచూరి ప్రసంగిస్తుంటే సభ్యులంతా ఆసక్తిగా వినేవారని, సభ మొత్తం నిశ్శబ్ధంగా ఉండేదని తెలిపారు. భారత్‌కు సంబంధించిన ప్రతి అంశంపైనా ఆయనకు గట్టి పట్టు ఉండేదని, నిజమైన లౌకిక స్ఫూర్తితో వ్యవహరించే కొద్ది మంది వ్యక్తుల్లో ఏచూరి ఒకరని అన్నారు. కాగా, సీతారాం ఏచూరి న్యుమోనియాతో బాధపడుతూ గురువారం తుదిశ్వాస విడిచారు. గత నెల 19 నుంచి ఎయిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఏచూరి తీవ్ర అస్వస్థతకు లోనై కన్నుమూశారు.

## రేవంత్.. ప్రజలకు మీరిచ్చే సందేశం ఏంటి..?

మొదటి పేజి తరువాయి

గాంధీ. కట్టర్ తెలంగాణ బిడ్డనంటూ కౌశిక్ కౌంటరిచ్చారు. ఈ క్రమంలోనే కౌశిక్ ఇంటిపై కార్యకర్తలు, అనుచరులు టమోటాలు, గుడ్లతో దాడికి తెగబడ్డారు. ఈ వ్యవహారంతో ఒక్కసారిగా ఇది కాస్త బర్నింగ్ టాపిక్ అయ్యింది. దీంతో ఒక్కసారిగా హైటెన్షన్ వాతావరణం నెలకొంది. ఈ ఉద్రిక్తతల మధ్యే గాంధీని పోలీసులు అరెస్ట్ చేశారు. సరిగ్గా ఈ పరిస్థితుల్లోనే మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు రంగంలోకి దిగారు. కౌశిక్‌ను పరామర్శించేందుకు ఆయన ఇంటికి హరీశ్ బయల్దేరి వెళ్లారు. కౌశిక్ ఇంటికెళ్తూ 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి'తో హరీశ్‌రావు ఎక్స్‌క్లూజివ్‌గా మాట్లాడారు.

**ఏబీఎన్‌తో ఏం మాట్లాడారంటే..**

' మీ చర్యల వల్ల హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పోయింది. మా బీఆర్ఎస్ హయాంలో ఎప్పుడైనా ఇలాంటి దాడులు జరిగాయా?. గాంధీపై హత్యాయత్నం కింద కేసు నమోదు చేయాలి. దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి. దాడిపై సీఎం రేవంత్ రెడ్డి ఏం సమాధానం చెబుతారు?. ప్రజలకు రేవంత్ రెడ్డి ఇచ్చే సందేశం ఏంటి?. ఖమ్మంలో మాపై దాడి చేస్తే ఇప్పటివరకు కేసు నమోదు చేయలేదు. తెలంగాణలో లా అండ్ ఆర్డర్ ఉందా?.. లేదా?. కౌశిక్‌రెడ్డి ఇంటిపైకి దాడికి వస్తున్నారని పోలీసులకు సమాచారం ఇచ్చాం. సమాచారం ఉన్నా పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోలేదు?. మీ చర్యల వల్ల హైదరాబాద్‌కు పెట్టుబడులు రావట్లేదు ' అని ఏబీఎన్ వేదికగా రేవంత్ సర్కార్‌పై హరీశ్‌రావు కన్నెర్రజేశారు.

## సీజేఐ ఇంట ప్రధాని మోదీ.. రేగిన వివాదం

మొదటి పేజి తరువాయి

గణపతి పూజా వేడుకల్లో మాత్రమే ప్రధాని మోదీ పాల్గొన్నారని స్పష్టం చేసింది. ఇది మన సంస్కృతిలో భాగమని ఈ సందర్భంగా వివరించింది. ఏక్‌నాథ్ షిండే సారథ్యంలోని నిజమైన శివసేన పార్టీగా గుర్తిస్తూ మహారాష్ట్ర స్పీకర్ నిర్ణయించారు. ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ఉద్ధవ్ ఠాక్రే శిబిరం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్ విచారణకు వచ్చే సమయంలో సుప్రీంకోర్టు ధర్మాసనం నుంచి తప్పుకోవాలని సీజేఐకి ఎంపి ఏకనాథ్ షిండే సూచించారు. అంతేకాదు.. ప్రతిపక్షాలను వ్యతిరేకంగా ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుల జాబితాను తన ఎక్స్ ఖాతాలో ఆయన పోస్ట్ చేశారు. అందులో కోల్‌కతాలోని ఆర్ జీ కర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ ట్రైయినీ వైద్యురాలిపై హత్యాచారం, మద్యం కుంభకోణం మనీల్యాండరింగ్ వ్యవహారంలో అరెస్టయిన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అంశాలను సైతం పొందు పరిచారు. ఈ కేసులన్నీ వరుస క్రమంలో ఓ పద్దతి ప్రకారం అర్థం చేసుకుంటే అన్ని అర్థమవుతాయన్నారు. ఇదే అంశంపై శివసేన ఎంపీలు ప్రియాంక చతుర్వేది, మిలింద్ దేవరలు సైతం కాస్తా ఘాట్టు స్పందించారు.

## హరీశ్‌రావు అరెస్ట్.. సీపీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత

మొదటి పేజి తరువాయి

అరెస్టు చేయకపోతే కోర్టుదాకా వెళ్తామని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు.

ఏబీఎన్‌తో హరీశ్ ఏం మాట్లాడారంటే..

మీ చర్యల వల్ల హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పోయింది. మా బీఆర్ఎస్ హయాంలో ఎప్పుడైనా ఇలాంటి దాడులు జరిగాయా?. గాంధీపై హత్యాయత్నం కింద కేసు నమోదు చేయాలి. దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి. దాడిపై సీఎం రేవంత్ రెడ్డి ఏం సమాధానం చెబుతారు?. ప్రజలకు రేవంత్ రెడ్డి ఇచ్చే సందేశం ఏంటి?. ఖమ్మంలో మాపై దాడి చేస్తే ఇప్పటివరకు కేసు నమోదు చేయలేదు. తెలంగాణలో లా అండ్ ఆర్డర్ ఉందా?.. లేదా?. కౌశిక్‌రెడ్డి ఇంటిపైకి దాడికి వస్తున్నారని పోలీసులకు సమాచారం ఇచ్చాం. సమాచారం ఉన్నా పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోలేదు?. మీ చర్యల వల్ల హైదరాబాద్‌కు పెట్టుబడులు రావట్లేదు ' అని ఏబీఎన్ వేదికగా రేవంత్ సర్కార్‌పై హరీశ్‌రావు కన్నెర్రజేశారు.

## రాజీనామాకు సిద్ధమే

మొదటి పేజి తరువాయి

చర్చల నిమిత్తం జూనియర్ వైద్యులు పెట్టిన డిమాండ్లను బెంగాల్ ప్రభుత్వం నిర్ద్వంద్వంగా తిరస్కరించడంతో వైద్యులు చర్చా వేదికకు రావడానికి తిరస్కరించారు. దీంతో తీవ్ర అసంతృప్తికి గురైన సీఎం మమతా బెనర్జీ ప్రజల కోసం తన పదవికి రాజీనామా చేయడానికి సిద్ధమని ప్రకటించారు. డాక్టర్లతో చర్చల కోసం రెండు గంటల పది నిముషాల పాటు వేచి చూసిన ఆమె.. తర్వాత మీడియాతో మాట్లాడారు. 'నేను పదవిని లెక్క చేయను. ప్రజల కోసం రాజీనామా చేయడానికి సిద్ధం. అయితే జూనియర్ వైద్యుల సమ్మె కారణంగా నెల రోజులుగా స్తంభించిన వైద్య సేవల పునరుద్ధరణ జరిగి సాధారణ పరిస్థితులు నెలకొనాలని కోరుకుంటున్నాను' అని ఆమె పేర్కొన్నారు. 'కోర్టు పరిధిలో ఉన్న అంశాలు బహిరంగ పరచడం చట్ట విరుద్ధం. అందుకే చర్చలను లైవ్ టెలికాస్ట్ చేయాలంటూ వారు పెట్టిన డిమాండ్‌ను తిరస్కరించా. అయితే చర్చలను రికార్డు చేయడానికి మూడు కెమెరాలు ఏర్పాటు చేశా' అని మమత తెలిపారు. 'సమస్యను పరిష్కరించడానికి నేను చేయాల్సిన ప్రయత్నమంతా చేశా. బాధితురాలికి న్యాయం జరగాలని కోరుకుంటున్నా. అయితే వైద్యులను చర్చలకు రప్పించడంలో విఫలమైనందుకు, ఇన్ని రోజులుగా ఇబ్బందులు పడుతున్న ప్రజలకు క్షమాపణ చెబుతున్నా. చర్చలకు వెళ్లవద్దంటూ జూనియర్ డాక్టర్లకు కొంతమంది వ్యక్తుల నుంచి ఆదేశాలు వస్తున్నాయి.' అని ఆమె అన్నారు. సీఎం వ్యాఖ్యలను జూనియర్ వైద్యులు ఖండించారు. ఆమె తన పదవి రాజీనామా గురించి ప్రస్తావించడం తీవ్ర అసంతృప్తికి గురి చేసిందని, రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో ఇక్కడకు రాలేదని అన్నారు. ఇప్పటికీ చర్చల ద్వారానే తమ సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నామన్నారు. ఎక్కడ చర్చలు నిర్వహించినా రావడానికి తాము సిద్ధమేనని స్పష్టం చేశారు.

## కౌశిక్‌రెడ్డితోనే తెలంగాణ ప్రజలు: కేటీఆర్



కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను రాసి పెట్టుకుంటామని హెచ్చరించారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, ఇంతకు మించి ప్రతిఘటన తప్పదని స్పష్టంచేశారు. అరికెపూడి గాంధీ ఇంటికి వెళ్తానన్న కౌశిక్‌రెడ్డిని గృహ నిర్భంధంలో ఉంచిన పోలీసులు.. అరికెపూడి గాంధీని మాత్రం కౌశిక్‌రెడ్డి ఇంటికి వచ్చేందుకు ఎలా అనుమతించారని ప్రశ్నించారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డితోనే బీఆర్ఎస్ సహా తెలంగాణ ప్రజలు ఉన్నారని కేటీఆర్ తేల్చిచెప్పారు. కాంగ్రెస్ గూండాల దౌర్జన్యాలు, దాడులు, పిరికిపంద చర్యలని పేర్కొన్నారు. ఆ చర్యలు గులాబీ సైనికుల మనోనిబ్బరాన్ని దెబ్బతీయలేవని తేల్చిచెప్పారు. 'ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మా పార్టీ సైనికుల పోరాటానికి నీకు నచ్చిన పేరు పెట్టుకో' అని సవాల్ విసిరారు. తెలంగాణలోని ప్రతి అంగుళాన్ని కాంగ్రెస్ అవినీతి, దుర్మార్గ పాలన నుంచి తాము కాపాడుకుంటామని చెప్పారు. బీఆర్ఎస్‌ను ఏదో చేయాలన్న భయంతో సీఎం రేవంత్‌రెడ్డి చేసే పిచ్చి పనులు.. తమ సంకల్పానికి మరింత ఆజ్యం పోస్తాయని చెప్పారు.

## ఏపీ సెక్రటేరియట్‌కు కేంద్ర బృందాలు... సీఎం చంద్రబాబుతో భేటీ

మొదటి పేజి తరువాయి

అమరావతి: ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్‌కు కేంద్ర బృందాలు వెళ్లాయి. ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడుతో కేంద్ర బృందంలోని అధికారులు ఈరోజు(గురువారం) భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై సీఎం చర్చించారు. గత రెండు రోజుల నుంచి వరద ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర బృందాలు పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల జిల్లాల్లోని వరద ప్రాంతాల్లో కేంద్ర బృందాలు పర్యటించాయి. వరద నష్టంపై కూటమి ప్రభుత్వం చేపట్టిన ఎన్యూమరేషన్ గురించి సీఎం చంద్రబాబు కేంద్ర అధికారులకు వివరించారు.

శానిటేషన్‌పై మంత్రి నారాయణ కీలక ఆదేశాలు

ఇప్పటికే ఏపీలో భారీ వర్షాలతో రూ. 6, 882 కోట్ల మేర నష్టం వాటిల్లిందని కేంద్రానికి ఏపీ నివేదిక పంపించిన విషయం తెలిసిందే. ఏపీలో వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని కేంద్ర బృందాలను సీఎం చంద్రబాబు కోరారు. పంట నష్టంతో పాటు.. భారీగా ఆస్తి నష్టం జరిగిందనే విషయాన్ని కేంద్ర బృందాలకు సీఎం చంద్రబాబు వివరించారు.



సీఎం రిలీఫ్ ఫండ్‌కు చెక్కులు ఇచ్చేందుకు విజయవాడకు సినీ బృందం

ఎంఎస్ఎంఈ, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖలపై సమీక్ష...

అనంతరం ఎంఎస్ఎంఈ, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో సంబంధిత అధికారులకు సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలలు జారీ చేశారు. రైతుల భాగస్వామ్యంతో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుపై కసరత్తు చేస్తున్నట్లు సీఎం చంద్రబాబు వెల్లడించారు.

కౌశిక్ రెడ్డి వర్సెస్ అరికపూడి.. హీటెక్కిన గ్రేటర్.. బ్రోకర్ అంటూ..

గ్రామాల్లో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహం ఇస్తున్నట్లు వివరించారు. హార్టికల్చర్, ఆక్వా పంటలు, ఫుడ్ ప్రాసెసింగ్ సహకారంతో రైతులకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. వ్యవసాయ ఉత్పత్తులకు ఆహార శుద్ధి ద్వారా విలువ పెరుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

## శానిటేషన్‌పై మంత్రి నారాయణ కీలక ఆదేశాలు

మొదటి పేజి తరువాయి

నీటిని బయటకు పంపింగ్ చేయడంపై అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడారు. పాయకాపురం నుంచి ముస్తాబాద్ వరకూ బుడమేరు ప్రవహించే మార్గాన్ని పరిశీలించారు. ఇళ్ల మధ్య ఖాళీ స్థలాల్లో నిల్వ ఉన్న నీటిని త్వరితగతిన బుడమేరులోకి తరలించేలా ఏర్పాట్లు చేయాలని మంత్రి నారాయణ ఆదేశించారు. విజయవాడలో మొత్తం 32 డివిజన్లలో నీరు దాదాపు తగ్గిపోయిందని తెలిపారు.

కౌశిక్ రెడ్డి వర్సెస్ అరికపూడి.. హీటెక్కిన గ్రేటర్.. బ్రోకర్ అంటూ..

ఒకటి రెండు డివిజన్లలో వరద నీరు కొద్దిగా నిల్వ ఉందని చెప్పారు. నీటిని బయటకు పంపింగ్ చేసేందుకు అవసరమైన చోటా రోడ్లకు గండ్లు కొడుతున్నామని అన్నారు. రేపు(శుక్రవారం) సాయంత్రానికి మొత్తం నీరు బయటకు పంపింగ్ చేస్తామని వెల్లడించారు. అన్ని డివిజన్లలో శానిటేషన్ ప్రక్రియ దాదాపు పూర్తి కావస్తుందని అన్నారు. వరద ప్రాంతాల్లో సాధారణ పరిస్థితి వస్తుందని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

జగన్‌కు ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ మాస్ వార్నింగ్

అమరావతి: మాజీ సీఎం, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ మాస్ వార్నింగ్ ఇచ్చారు, 'ఖబడ్దార్ జగన్మోహన్ రెడ్డీ నోటి కొచ్చినట్లుగా మాట్లాడితే చూస్తూ ఊరుకోం. జగన్ రెడ్డికి 11 సీట్లు ఎందుకిచ్చామా అని ప్రజలు బాధపడుతున్నారు. 31 క్రిమినల్ కేసులున్నా నువ్వా సీఎం చంద్రబాబు గురించి మాట్లాడేది..? వరద బాధితుల పరామర్శకు మనసురాని జగన్ రెడ్డి జైళ్లకు, శవాల దగ్గరకు పరుగులు పెడతాడ" అని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ ఆరోపణలు చేశారు.




**ఢిల్లీ వెళ్లి విష ప్రచారం చేసిన జగన్ రెడ్డి**

"టీడీపీ ఆఫీసును విధ్వంసం చేసిన కేసులో అరెస్టైన నందిగం సురేష్ , ఈవీఎం ధ్వంసం కేసులో అరెస్టైన పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని జగన్ రెడ్డి పరామర్శించడం దేనికి సంకేతం? జగన్ రెడ్డి త్వరలో మైనర్ బాలిక లైంగిక వేధింపుల కేసులో అరెస్టైన కోడుమూరు మాజీ వైసీపీ ఎమ్మెల్యే సుధాకర్‌ను పరామర్శించబోతున్నాడు. అమరావతిలో సీసీ రోడ్లను తవ్వేసి, కంకర అమ్ముకుని, అరటిచెట్లు నరికేసి విధ్వంసం చేసిన దుర్మార్గుడు నందిగం సురేష్. సామాన్య ఫొటో గ్రాఫర్ నుంచి నందిగం సురేష్ వైసీపీ ప్రభుత్వంలో ఐదేళ్లలో వందల కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడ్డాడు. ఎంపీగా ప్రజలకు ఏం చేశాడని నందిగం సురేష్‌పై బయోపిక్ తీస్తున్నారో అర్థం కావడంలేదు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 36 మంది వైసీపీ కార్యకర్తలు చనిపోయారని ఢిల్లీ వెళ్లి మరీ విష ప్రచారం చేసిన జగన్ రెడ్డి ఆ లిస్ట్ ఇమ్మంటే ఎందుకు నోరెత్తడంలేదు? జగన్ రెడ్డికి శవ రాజకీయాలు అలవాటుగా మారాయి" అని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ తీవ్ర విమర్శలు గుప్పించారు.

## సీఎం చంద్రబాబుకు చెక్కుల అందజేత

మొదటి పేజి తరువాయి

విరాళాలిచ్చిన దాతలకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. రెడ్డి ల్యాబ్స్ ప్రతినిధి నారాయణరెడ్డి రూ.5 కోట్లు, ఆంధ్ర షుగర్స్ లిమిటెడ్ తరఫున పెండ్యాల అచ్యుత రామయ్య రూ.2 కోట్లు, పర్చూరు నియోజకవర్గానికి చెందిన విక్రం నారాయణరావు కుటుంబం రూ.1,55,55,555, వసుధా ఫార్మా వెంకటరాజు రూ.కోటి, ఏపీ క్రెడాయ్ తరఫున వైవీ రామారావు రూ.50 లక్షలు, వెంకట్ అక్కినేని రూ.50 లక్షలు, శివశక్తి బయోటెక్ చైర్మన్ నందిగామ శ్రీనివాసరావు, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు రూ.50 లక్షలు, మైసూరు గణపతి సచ్చిదానంద ఆశ్రమం రూ.25 లక్షలు, కోనేరు విమలాదేవి రూ.25 లక్షలు, కోనేరు ప్రదీప్ రూ.25 లక్షలు, ఆర్కే ఇన్‌ఫ్రా కార్పొరేషన్ రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి రూ.20 లక్షలు, ఫ్రాంక్విన్ ఫార్ములేషన్స్ సాగి కృష్ణంరాజు రూ.15 లక్షలు, మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి ద్వారా ది కాంట్రాక్ట్ క్యారేజీ బస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రూ.15 లక్షలు, అన్నమయ్య జిల్లా టీడీపీ శ్రేణుల నుంచి తంబళ్లపల్లి ఇన్‌చార్జి జయచంద్రారెడ్డి రూ.15 లక్షలు, సింహ మోటార్స్ రావెళ్ల సతీష్ రూ.10,00,116, బొబ్బా గోపాలకృష్ణ, పువ్వాడ సుధాకర్‌రావు, వాస్తవ్య ప్రమోటర్స్ అండ్ డెవలపర్స్ రూ. 10 లక్షలు, వికాస్ పబ్లిక్ స్కూల్ రూ.5 లక్షలు, విశ్వం ప్రభాకర్‌రెడ్డి, లక్ష్మీ రష్ హెల్త్‌కేర్, కోగంటి వెంకటరామయ్య, డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి ఐదేసి లక్షలు, వాసిరెడ్డి సుగుణకుమారి రూ.3 లక్షలు, దళవాయి వడ్డే సిమెంట్ పుల్లన్న రూ.2 లక్షలు, ఎన్టీఆర్ కుటీరం తరఫున ఆర్ శివాజీ రూ.లక్ష చెక్కులు అందజేశారు.



**లోకేశ్‌కు అందిన విరాళాలు**

మంత్రి లోకేశ్‌ను కలిసి పలువురు దాతలు విరాళాల చెక్కులు అందజేశారు. విజయవాడకు చెందిన ప్రియ ఇంజనీరింగ్ ప్రాజెక్ట్స్ సంస్థ అధినేత పీ శివకుమార్ రూ.10 లక్షలు, పలమనేరుకు చెందిన బీ సునీల్ రూ.10 లక్షలు, కాకినాడ సత్య స్కాన్స్ అండ్ డయాగ్నస్టిక్స్ అధినేత డాక్టర్ కాడ వెంకట రమణ రూ.5 లక్షలు, మంగళగిరి వైసీపీ నేత, ఆప్కో మాజీ చైర్మన్ చిల్లపల్లి మోహన్‌రావు, బద్వేలుకు చెందిన చెరుకూరి రవికుమార్, కడపకు చెందిన తేరకండ్ల కృష్ణారెడ్డి, కురుపాంకు చెందిన వైరిచర్ల విరేష్ చంద్రదేవ్, విశాఖ ఐవీవై ఓవర్‌సీస్ కన్సల్టెన్సీ అధినేత బీ రామ్‌కుమార్ రూ. ఐదేసి లక్షలు, తిరుపతికి చెందిన శ్రీగీతాంజలి ఇంగ్లీష్ మీడియా స్కూల్ యజమాని ఎన్ మాధవి రూ.2 లక్షలు, కందుకూరు ఫర్టిలైజర్స్ అసోసియేషన్ ప్రతినిధులు రూ.లక్షన్నర, చింతలపూడికి చెందిన మద్దిపూడి శ్రీనివాసరావు చౌదరి రూ. 1,35,136, తిరుపతి సప్తగిరి బ్యాంక్ రిటైర్డ్ స్టాఫ్ రూ.1,16,700 విజయవాడకు చెందిన బొర్రా రాధాకృష్ణ రూ.లక్ష, అమలాపురానికి చెందిన మెట్ల రమణబాబు రూ.లక్ష అందజేశారు. విజయవాడ, గుంటూరు ప్రాంతాల్లో వరద బాధితులను ఆదుకునేందుకు రూ.1.5 కోట్ల విలువ చేసే 10,000 నిత్యావసర సరుకులతో కూడిన కిట్లను పంపించినట్టు అక్షయపాత్ర ఫౌండేషన్ ఏపీ సెంట్రల్ రీజియన్ అధ్యక్షుడు వంశీధర దాస తెలిపారు. విజయవాడ వరద బాధితుల సహాయార్థం కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం నుంచి సేకరించిన రూ.22 లక్షల చెక్కును ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు బుధవారం సీఎంకు అం దించారు. మంత్రి టీజీ భరత్, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరితో కలిసి సీఎంకు చెక్కును అందించారు.


## లౌకిక వాదానికి తీరని లోటు: కేసీఆర్

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్, సెప్టెంబర్ 12 : సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పట్ల బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్ రావు సంతాపాన్ని ప్రకటించారు. సామ్యవాద భావాలు కలిగిన ఏచూరి.. విద్యార్థి నాయకుడిగా, కమ్యూనిస్టు పార్టీకి కార్యదర్శిగా, రాజ్యసభ సభ్యునిగా అంచెలంచెలుగా ఎదిగి ప్రజాపక్షం వహించారన్నారు. వారి సేవలను ఈ సందర్భంగా కేసీఆర్ స్మరించుకున్నారు. ఏచూరి మరణం కార్మిక లోకానికి, లౌకిక వాదానికి తీరని లోటన్నారు. ఏచూరి మరణంతో శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

అరుదైన నేత ఏచూరి: కేటీఆర్

సీతారాం ఏచూరి మరణ వార్త తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని కేటీఆర్ పేర్కొన్నారు. కమ్యూనిస్టు నాయకుడిగా ఏచూరి జీవితాంతం ప్రజల పక్షాన రాజీలేని పోరాటం చేశారన్నారు. రాజకీయాల్లో ఏచూరి ఎంతో హుందాగా ఉండేవారని గుర్తుచేశారు. రాజకీయాల్లో అలాంటి వ్యక్తులు అరుదుగా ఉంటారని తెలిపారు. సీపీఎంలోనే కాకుండా దేశ రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏచూరి సృష్టించుకున్నారని పేర్కొన్నారు. ఈ కష్టసమయంలో ఏచూరి కుటుంబసభ్యులకు ధైర్యాన్ని ప్రసాదించాలని ఆయన ప్రార్థించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



దేశ రాజకీయాలలకు

ఏచూరి మృతి పట్ల మాజీ మంత్రి హరీశ్‌రావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఏచూరి చేసిన పోరాటాలు ఎప్పటికీ స్ఫూర్తి దాయకమని, ఆయన మరణం దేశ రాజకీయాలకు తీరని లోటని అన్నారు. రాజ్యసభ ఎంపీగా, సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యునిగా, ఆర్థికవేత్తగా, సామాజిక కార్యకర్తగా ఆయన ఎంతో సేవ చేశారన్నారు. ఆయన లేని లోటు పూడ్చలేనిదన్నారు. ప్రజా సమస్యలు, దేశ సమస్యలను ప్రస్తావన చేసే ఒక గొంతు మూగబోయిందన్నారు. ఏచూరి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

పలువురి సంతాపం

ఏచూరి మృతి పట్ల తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, ఏపీ సీఎం చంద్రబాబు, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, మాజీ సీజేఐ ఎన్వీ రమణ, సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, మాజీ మంత్రులు ప్రశాంత్‌రెడ్డి, గంగుల కమలాకర్, సబితా ఇంద్రారెడ్డి, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, మాజీ ఎంపీలు వినోద్, రావుల చంద్రశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్, ఎంసీపీఐ(యూ) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల ఓంకార్‌తో పాటు పలువురు ప్రముఖులు సంతాపాన్ని ప్రకటించారు.

## కౌశిక్‌పై దాడి రేవంత్ కుట్రే

**పట్టపగలే కాంగ్రెస్ గూండాల హత్యాయత్నం**

**ఎస్కార్ట్‌తో వచ్చి అరికెపూడి దాడికి పోలీసుల సహకారం**

**ప్రజాపాలనంటే ప్రతిపక్షాలపై దాడులేనా?**

**కాంగ్రెస్ అరాచకాలను రాసిపెట్టుకుంటం**

**ఉడుత ఊపులకు బీఆర్ఎస్ బెదరదు: కేటీఆర్**

హైదరాబాద్, : హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై దాడిని సీఎం రేవంత్‌రెడ్డే చేయించారని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. గత కొన్నిరోజులుగా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై న్యాయపోరాటం చేస్తున్న కౌశిక్‌రెడ్డిని ప్రభుత్వం టార్గెట్ చేసిందని గురువారం ఒక ప్రకటనలో విమర్శించారు. కౌశిక్‌రెడ్డిని చంపేందుకు కుట్ర చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన ఇంటిపై కాంగ్రెస్ గూండాలు దాడి చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. పట్టపగలే ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి హత్యాయత్నానికి ప్రయత్నిస్తుంటే రాష్ట్రంలో అసలు లా అండ్ ఆర్డర్ ఉన్నదా? అని ప్రశ్నించారు. కౌశిక్‌రెడ్డిని గృహ నిర్భంధంలో ఉంచి, పోలీసుల సాయంతో వచ్చిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ గూండాలు రెచ్చిపోయి దాడులకు పాల్పడ్డారని తెలిపారు. రాష్ట్రాన్ని ఫ్యాక్షనిజం, రౌడీయిజానికి అడ్డాగా మారుస్తున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. ప్రభుత్వం కావాలనే అక్రమ కేసులు బనాయిస్తూ, హత్యాయత్నాలకు పాల్పడి బెదిరించే ప్రయత్నం చేయిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ఉడుత ఊపులకు బీఆర్ఎస్ బెదరదని కేటీఆర్ స్పష్టంచేశారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. కౌశిక్‌రెడ్డికి ఏమైనా జరిగిగే ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

పక్కా ప్లాన్‌తోనే కాంగ్రెస్ గూండాల దాడి

వందల మంది రౌడీలు కోడిగుడ్లు, రాళ్లతో పక్కా ప్లాన్‌తోనే వచ్చి కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి చేశారని కేటీఆర్ విమర్శించారు. పూర్తిగా ప్రభుత్వం, పోలీసుల సహకారంతో కౌశిక్‌రెడ్డిపై దాడి చేసే ప్రయత్నం జరిగిందని ధ్వజమెత్తారు. ఇలాంటి చిల్లర చేష్టలకు పాల్పడుతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని చూస్తే జాలేస్తుందని, అక్రమ కేసులు, దాడులతో బెదిరించాలని చూస్తే అంతకన్నా మూర?త్వం మరొకటి ఉండదని హెచ్చరించారు.

ప్రశ్నించేవారిపై ప్రభుత్వం దాడులకు తెగబడుతున్నదని, ఇందిరమ్మ పాలన, ప్రజాపాలన అంటే ప్రతిపక్ష ఎమ్మెల్యేలపై ప్రభుత్వమే దాడులు చేయించడమా అని కేటీఆర్ ప్రశ్నించారు.

# మద్యం ప్రియులు అడ్డా ఎలిప్యాడ్

## పోలీస్ ల చేతికి దొరకకుండా వేవహరిస్తున్న మద్యం ప్రియులు



హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట **సెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ :** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో నాయిని చెరువు కట్ట పైన మొన్న జరిగిన ఎన్నికల నేపథ్యంలో కేంద్ర మంత్రులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రులు హెలిప్యాడ్ దిగడానికి నాయిని చెరువు కట్టపై స్థలాన్ని కేటాయించడం జరిగింది. అటువంటి నేలపైన ప్రతిరోజు సాయంత్రం వేళ చాలా రోజుల నుండి మద్యం సేవించడానికి అడ్డగా మారిన హెలిప్యాడ్, యువత రాత్రి అయితే చాలు నాయిని చెరువు కట్ట పైన మద్యం సేవించి బర్త్డే పార్టీలు చేసుకుంటూ మద్యం బాటిల్లను హెలిప్యాడ్ స్థలంలోనే పగలకొడుతూన్నారు ఇదే చెరువుకట్టపై క్రీడా మైదానం కూడా ఏర్పాటు చేయడం జరిగినది, ప్రతి సంవత్సరం మహిళలు పిల్లలు ఈ స్థలంలో సద్దుల బతుకమ్మ ఆటలు ఆడడం జరుగుతుంది గణేషుని నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా గణనాథులను నాయిని చేరువు లోనే నిమజ్జనం చేయడానికి ఇదే చెరువు కట్ట మీది నుండి క్రేన్ ద్వారా నిమజ్జనం చేసుకోవడం జరుగుతుందని జమ్మికుంట పట్టణంలోని ప్రజలు ప్రతి ఒక్కరు ఇక్కడికి చేరుకుంటారని నిమజ్జనంలో భాగంగా కాళ్లకు చెప్పులు లేకుండా ప్రజలు భక్తిశ్రద్ధలతో వస్తారు కాబట్టి మద్యం బాటిళ్లు పగలగొట్టడం వలన ప్రజలకు గాయాలు అయ్యే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు పోలీస్ అధికారులు స్పందించి ఇట్టి పవిత్ర ప్రదేశంలో మద్యం సేవించకుండా పోలీసులు నిఘా ఏర్పాటు చేసి కట్టడి చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు

# సామాజిక సేవకులు మహంకాళి బ్రదర్స్

-వినాయక విగ్రహాల దాత మహంకాళి శ్రీనివాసులు

-విగ్రహా దాతకు ధన్యవాదాలు తెలిపిన జై గణేష్ నగర్ నిర్వాహకులు






అమరచింత వనపర్తి జిల్లా **సెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ :** అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలో వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా జరుపుకునేందుకు ప్రముఖ వ్యాపారస్తులు, సినీ నిర్మాత, సామాజిక సేవకులు మహంకాళి శ్రీనివాసులు బీసీ కాలనీవాసులకు విగ్రహాలను పంపిణీ చేశారు. ఇట్టి విగ్రహాల దగ్గర గణేష్ నవరాత్రి ఉత్సవాల సంబరాలు ఘనంగా నిర్వహించుకుంటునామని నిర్వాహకులు తెలిపారు. వినాయకుడి మండపం దగ్గర నిత్యం బొడ్డెమ్మ కార్యక్రమం, కోలాటం మొదలగు కార్యక్రమాలతో గణేష్ నవరాత్రి ఉత్సవాలను పిల్లలు,పెద్దలు,యువత




ఆనందమయంగా జరుపుకుంటున్నామని తెలియజేస్తూ,జై గణేష్ నగర్ వినాయకుడికి కాంగ్రెస్ నాయకులు కేశం నాగరాజు గౌడ్ గారు కూడా మాకు సహకారాన్ని అందించారు మరియు అన్నదాతగా శ్రీమతి ఉప్పరి తిరుపతి మూడు రోజుల సందర్భంగా అన్నదాతలుగా అన్నదానం నిర్వహించి దాదాపుగా రెండు వేయిల మంది భక్తులకు అన్నదానం చేశారు అని, దాతల సహకారంతో జై గణేష్ నగర్ వినాయకుడి దగ్గర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలియచేశారు. ఈ సందర్భంగా జై గణేష్ నగర్ కాలనీ విగ్రహానికి సహకరించిన ప్రముఖ చేనేత వ్యాపారస్తులు మహంకాళి శ్రీనివాసు కాంగ్రెస్ నాయకులు కేశం నాగరాజు గౌడ్,ఉప్పరి తిరుపతి గారికి ధన్యవాదాలు తెలియజేశారు నిర్వాహకులు.

# కొత్తగూడ మండల కేంద్రం లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగవంతం చెయ్యండి డా జాడి రామరాజు నేత



**సెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ :** గురువారం రోజున కొత్తగూడ మండల కేంద్రంలో బీజేపీపార్టీ మండల అధ్యక్షులు యాదగిరి. మురళి అధ్యక్షతన బీజేపీ కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమావేశం కు లిముఖ్య అతిధిగా పాల్గొన్న బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి, కొత్తగూడ మండల ఇంచార్జి డా జాడి.రామరాజు నేత సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు.అనంతరం దుర్గారం గ్రామం నుండి నరేంద్ల.విజయ్ బీజేపీ పార్టీలోకి చేరిక అయినారు.ఈ సందర్భంగా జాడి. రామరాజు నేత మాట్లాడుతు బీజేపీ పార్టీ ని గ్రామ స్థాయి నుండి బలోపేతం చెయ్యడానికి ప్రతి కార్యకర్త కృషి చెయ్యాలని అన్నారు. మండలం లోని ప్రతి గ్రామం, ప్రతి పోలింగ్ బూత్ లో పార్టీ సభ్యత్వం చేయించాలని



పిలుపునిచ్చారు.ములుగు నియోజకవర్గం నుండి రాష్ట్ర క్యాబినెట్ లో ప్రతినిత్యం వహిస్తున్న మంత్రి సీతక్క తన స్వంత మండలం లోని ప్రజలకు బస్సు సౌకర్యం లేక, రోడ్డు సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్న పట్టించుకోవడం లేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజలకు వివరించి, ప్రజలకు కేంద్ర ప్రభుత్వం పథకాలు అందె విధంగా కృషి చెయ్యాలని బీజేపీ శ్రేణులకు ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో బీజేపీ గిరిజన మోర్చా వనభంధు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడ.నవీన్ నాయక్, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు వాసం. మునిందర్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బోనాల. ప్రవీణ్ చారి,బీజేపీ మండల కోశాధికారి తుపాకుల. పరుశరామ్, బీజేపీ మండల ఉపాధ్యక్షుడు వజ్జ. రవి, బీజేవైఎం మండల అధ్యక్షులు కొట్టె. శ్రీను, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గంగాపురం. బిక్షపతి, సీనియర్ నాయకులు గుగులోత్. స్వామి నాయక్,చేవ్వ. రాంచందర్,బానోత్. హరిలాల్ నాయక్, వాసం. కొమ్మాలు,బోడ. సుమన్ నాయక్,డికొండ. రవి, గోనెలా. బాబు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలు, ఆకస్మిక ముంపు అపార నష్టం కలిగించాయి

-నష్ట గణాంకాల నమోదు ప్రక్రియ శరవేగంగా జరుగుతోంది.

-ప్రాథమిక అంచనాల ప్రకారం 42,328 హెక్టార్లలో పంట నష్టం

-రూ. 730 కోట్ల మేర ఇరిగేషన్ ఆస్తులకు నష్టం

-కేంద్ర బృందానికి వివరించిన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన



ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ, **సెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ :**రికార్డు స్థాయిలో భారీ వర్షాలు, కృష్ణానదికి పోటెత్తిన వరద, బుడమేరుకు పడిన గండ్లు.. ఈ మూడింటి కారణంగా విజయవాడ, పరిసర ప్రాంతాలు ఆకస్మికంగా ముంపునకు గురయ్యాయని, ఎన్‌టీఆర్ జిల్లాకు అపార నష్టం వాటిల్లిందని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన కేంద్ర బృందానికి వివరించారు. జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో జరిగిన నష్టాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి, నష్ట అంచనాకు కేంద్ర హోంశాఖ జాయింట్ సెక్రటరీ అనిల్ సుబ్రహ్మణ్యం నేతృత్వంలో కేంద్ర బృందం గురువారం జిల్లాలో పర్యటించింది. తొలుత కలెక్టరేట్‌లో భారీ వర్షాలు, వరద కారణంగా ముంపునకు గురైన ప్రాంతాలు, బాధితులకు ప్రభుత్వం అందించిన సహాయసహకారాలు, శాఖల వారీగా జరిగిన నష్టాల వివరాలతో కూడిన ఛాయాచిత్ర ఎగ్జిబిషన్‌ను అనిల్ సుబ్రహ్మణ్యం నేతృత్వంలో కేంద్ర బృంద సభ్యులు పరిశీలించారు.

**ఈ సందర్భంగా కలెక్టర్ డా. జి.సృజన భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టాన్ని వివరించారు.**

24 గంటల వ్యవధిలో దాదాపు 26 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు, ప్రకాశం బ్యారేజీకి రికార్డు స్థాయిలో 11 లక్షల 43 వేలకు పైగా క్యూసెక్కుల నీరు రావడం, బుడమేరు గండ్లతో ఒక్కసారిగా 40 వేల క్యూసెక్కుల నీరు అకస్మాత్తుగా నగరంపైకి రావడంతో 64 కార్పొరేషన్ వార్డుల్లో 32 వార్డులు జలమయమయ్యాయని.. అర్బన్ ప్రాంతాలతో పాటు ఇబ్రహీంపట్నం, జి.కొండూరు మండలాల్లోని కొన్ని ప్రాంతాలపైనా వరద ప్రభావం పడిందని తెలిపారు. సెప్టెంబర్ 1వ తేదీ మొదలు ముఖ్యమంత్రి మార్గనిర్దేశనంతో పెద్దఎత్తున సహాయ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, ఆహారం, తాగునీరు, పాలు, మందులు, బిస్కట్లు తదితరాలను అందించామని, సహాయక కార్యక్రమాల్లో హెలికాప్టర్లు, డ్రోన్లు కూడా కీలక పాత్రపోషించాయన్నారు. పునరావాస, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, రేషన్‌తో పాటు ఎన్ని విధాలా సాయమందించాలో అన్ని విధాలా సహాయకార్యక్రమాలు చేపట్టడం జరిగిందని వివరించారు.

**రూ. 730 కోట్ల మేర ఇరిగేషన్ ఆస్తులకు నష్టం:**

భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టాన్ని మదించే ప్రక్రియ శరవేగంగా జరుగుతోందని.. అయితే ప్రాథమిక అంచనాల ప్రకారం 49,342 మంది రైతులకు చెందిన మినప, పత్తి, పెసర, మొక్కజొన్న, వరి తదితర పంటలకు సంబంధించి 42,328 హెక్టార్లలో పంట నష్టం వాటిల్లిందని, ఎస్‌డీఆర్‌ఎఫ్ మార్గదర్శకాలకు అనుగుణంగా రూ. 69.74 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ అవసరమని కలెక్టర్ సృజన వివరించారు. ఇసుక మేట వేయడం, నేల కోతకు గురవడం వల్ల కూడా నష్టం వాటిల్లినట్లు తెలిపారు. ఉద్యానశాఖకు సంబంధించి 5,227 హెక్టార్లలో మిరప, అరటి, పసుపు, కూరగాయలు, పూలు, బొప్పాయి, మామిడి, నర్సరీ, ఆయిల్‌పామ్‌కు రూ. 21.73 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు వివరించారు. అదే విధంగా పశుసంవర్ధక శాఖ పరిధిలో రూ. 69.41 లక్షల నష్టం జరిగిందన్నారు. కృష్ణానదికి రికార్డు స్థాయిలో వచ్చిన వరద వల్ల జరిగిన నష్టాలకు సంబంధించి పునరుద్ధరణ పనులకు దాదాపు రూ. 635 కోట్లు అవసరమవుతుందని తెలిపారు. అదే విధంగా బుడమేరు గండ్ల పనులకు రూ. 36.98 కోట్లు, మునియేరు నష్టాలను పూడ్చేందుకు రూ. 53.27 కోట్లు అవసరమని పేర్కొన్నారు. మొత్తంమీద చూస్తే రూ. 730 కోట్ల మేర ఇరిగేషన్ ఆస్తులకు నష్టం జరిగినట్లు వివరించారు. జిల్లాలో విజయవాడ ఆర్ అండ్ బీ సర్కిల్ పరిధిలో 690 కిలోమీటర్ల మేర రహదారులు దెబ్బతిన్నాయని.. పునరుద్ధరణ పనులకు దాదాపు రూ. 189 కోట్లు అవసరమని తెలిపారు. ఈహెచ్‌టీ సబ్‌స్టేషన్లు, 33/11 కేవీ సబ్ స్టేషన్లు, 33కేవీ ఫీడర్లు, స్తంభాలు తదితరాలకు సంబంధించి రూ. 45.14 కోట్ల మేర నష్టం జరిగిందన్నారు. గ్రామీణ నీటి సరఫరా (ఆర్‌డబ్ల్యూఎస్) శాఖ పరిధిలో 58 తాగునీటి పథకాలకు నష్టం వాటిల్లిందని.. రూ. 114 కోట్ల మేర నిధులు అవసరమని తెలిపారు. పంచాయతీరాజ్, ఐసీడీఎస్ తదితర శాఖలతో పాటు సామాజిక ఆస్తులకూ నష్టం జరిగిందని, పూర్తిస్థాయిలో నష్టగణన ప్రక్రియ కొనసాగుతోందని.. అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక బృందాల సహాయంతో గృహ, వాణిజ్య, వ్యాపార నష్టాలను ప్రత్యేక యాప్‌లో నమోదు చేయడం జరుగుతోందని కలెక్టర్ డా. జి.సృజన వివరించారు. కార్యక్రమంలో డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, విజయవాడ ఆర్‌డీవో బీహెచ్ భవానీ శంకర్, సీపీవో వై.శ్రీలత, కేఆర్‌ఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఇ.కిరణ్మయి, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్లు డా. ఎ.మహేష్, కేవీ సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# తవ్వా జిష్ణు రెడ్డి మరియు చరిష్ రెడ్డి గారి సహకారంతో ఒంగోలు వికలాంగుల వసతి గృహంలో నిత్య అవసర వస్తువులు పంపిణీ



ఒంగోలు పొదిలి **సెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ :** ఒంగోలు సంతపేటలోని వికలాంగుల బాలుర వసతి గృహంలో దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తవ్వా జిష్ణు రెడ్డి, చరీష్ రెడ్డి గారి సహకారంతో దివ్యాంగ విద్యార్థులకు నిత్య వారికి అవసరమైన నిద్రించడానికి అవసరమైన చాపలు మరియు స్టీలు వాటర్ బాటిళ్లు ప్రకాశం జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి. అర్చన గారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. విద్యార్థులకు వస్తువులు ఇచ్చిన సందర్భంగా ఏ.డి. అర్చన గారు మాట్లాడుతూ హాస్టల్లో దివ్యాంగ విద్యార్థులను ఉద్దేశించి అవసర వస్తువులైన చాపలు వాటర్ బాటిళ్ళు అందజేయడం ఎంతో సంతోషకరమని దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ వారు గతంలో ఇటువంటి ఎన్నో కార్యక్రమాలు చేసి ఉన్నారని ఇంకా ఎన్నో ఇటువంటి కార్యక్రమాలు దివ్యాంగులకు మరెన్నో చేయాలని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దివ్యాంగ్ రక్ష ఫౌండేషన్ ఫౌండర్. బి . వి. నరసింహారావు, షేక్ .గౌసియా, రంగలక్ష్మి, ఆంజనేయులు, ఆమోదు లతో పాటు దివ్యాంగుల బాలుర వసతి గృహం సిబ్బంది మరియు విద్యార్థులు ఈ కార్యక్రమం పాల్గొనడం జరిగింది.

# సేవాస్ఫూర్తితో హెూప్ ఫౌండేషన్ అధినేత జన్మదిన వేడుకలు జరిగాయి..




రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం, **సెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ :** పాత్రికేయుడు హెూప్ ఫౌండేషన్ అధినేత కొండా విజయ్ కుమార్ అన్న జన్మదిన వేడుకల్లో పాల్గొన్న జర్నలిస్ట్ రాజా రవి, కొండా విజయ్ కుమార్ అన్న జన్మదిన వేడుకల్లో భాగంగా రాజా రవి, ప్రసంగిస్తూ జర్నలిస్టుగా తన ప్రయాణాన్ని ప్రారంభించి ఇంతింతై వటుడింతై అన్నట్టుగా ఒక్కో మెట్టు గా ఎదిగి హెూప్ ఫౌండేషన్ స్థాపించి ఎంతోమంది పేద ప్రజలకు ఆర్థికంగా వైద్యపరంగా విద్యాపరంగా నేను ఉన్నాను అంటూ వారికి అండగా నిలుస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ నిత్యం ప్రజా సేవలో ఉండే,మా కొండా విజయ్ కుమార్, అన్నగారికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, మీరు ఎల్లప్పుడూ ఆకలి కడుపుకి అక్షయపాత్రగా వైద్య అవసరాలకు సంజీవినిగా విద్యా అవసరాలకు గురుకులంల ఉండాలని ఆ భగవంతుడు మీతో మరెన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేయించాలని అందుకు ఆ భగవంతుడు ఎల్లప్పుడూ మీ వెంటే ఉండి మిమ్మల్ని నడిపించాలని ఆ భగవంతుని వేడుకుంటున్నాను, అలాగే రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి రక్తదానం పట్ల అవగాహన లేని వారికి అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి అని స్ఫూర్తి ధయకంగా నిలిచిన రక్తదానం ఇచ్చిన దాతలందరికీ అభినందనలు తెలియజేశారు

# పశువులశాల కూలిపోయి దుక్కిటేద్దు మృతి



రాజవొమ్మంగి, **సెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ :**అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలోని దాకరాయి సమీపంలో ఉన్న బాసలవీధిలో శనాదివారాలు కురిసిన భారీ వర్షాలకు పశువులశాల కూలిపోయి దుక్కిటేద్దు మరణించిందని పశువులశాల,దుక్కటేద్దు యజమాని పాంగి చిన్నయ్య ఆవేదన వ్యక్తంచేశారు పశువులశాల చేలు మకాల్లో ఉండంతో చూట్టూ వరదనీరు చేరడం,వెళ్ళేందుకు కాలువలు ఉధృతంగా ప్రవహించడంతో సంఘటన జరిగిన చోటుకు వెళ్ళలేక పోయామని వాపోయారు ఉన్నతాధికారులకు సమాచారం అందిం చడంలో కొంచెం లేటైందని రైతు చిన్నయ్య గురువారం తెలిపారు కొండ పోడు వ్యవసాయం చేసుకుంటూ బ్రతికే పాంగి చిన్నయ్యను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని మర్రి లక్ష్మయ్య,గమ్మేళ కాంతారావు కోరారు ఈకార్యక్రమంలో దాట్ల వెంకటేష్ రాజు ఉన్నారు

# నేడు 3 మండలాలకు విద్యుత్ సరఫరా అంతరాయం

రాజవొమ్మంగి, **సెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ :**అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ పరిధిలో హైవే నిర్మాణ విస్తరణ పనుల్లో భాగంగా శుక్రవారం విద్యుత్ లైన్లు మరమ్మతులు లైన్లుకు దగ్గరగా ఉన్న చెట్ల కొమ్మలు నరుకుతున్న కారణంగా (ట్రీ కటింగ్ ) వై.రామవరం,అడ్డతీగల,రాజవొమ్మంగి మండలాలకు ఉ.08.00 గం.నుండి మధ్యాహ్నం 2.00 గం.వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని రంపచోడవరం విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎండి యూసఫ్,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి దివాకర్ లు తెలియజేశారు ఈ సందర్భంగా విద్యుత్ వినియోగదారులు సహకరించవలసిందిగా వారు కోరారు

# పూర్వ విద్యార్థులు ఆర్థిక సాయంతో భోజనశాల వద్ద వాస్ కుళాయిలు ఏర్పాటు



రాజవొమ్మంగి, **సెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ :**భోజనశాల వద్ద చేతులు కంచాలు శుభ్రం చేసుకునేందుకు నేటి విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృశ్యా గురువారం అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో స్థానిక శ్రీ అల్లూరి సీతారామరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులు మధ్యాహ్న భోజనం సమయంలో భోజనశాల ఆవరణలో చేతులు,కంచాలు శుభ్రం చేసుకునేందుకు వీలుగా స్థానిక పాఠశాలలో చదువుకున్న 2004-2005 విద్యా సంవత్సరంలో పదవతరగతి చదువుకొన్న నాటి పూర్వ విద్యార్థులందరూ సుమారు ముప్పైవేల రూపాయలు వ్యయంతో నేటి విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాల మౌలిక వసతుల్లో భాగంగా వాస్ కుళాయిలు ఏర్పాటు చేయడం జరుగుతుందని 2005 సం? విద్యార్థులు తెలిపారు ఈ పనులను ఆ బ్యాచ్ కు చెందిన స్థానిక పూర్వ విద్యార్థులు ఈగల జ్ఞానేశ్వర్ (జానీ),కూర్మాసుల సూర్యకుమారి,కుప్పా వినోద్ కుమార్ తదితరులు పర్యవేక్షిస్తున్నారు అలాగే రెండు మూడు రోజుల్లో వాస్ కుళాయిలు పనులు త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో వారితో పాటు చింతలపూడి వీరబాబు,పాపాని బద్రి,కుర్మాసుల శివ ప్రసాద్ ఉన్నారు



# కృష్ణానది వరద బాధితులకు దిలీప్ రాజా చేయూత



రేపల్లె, **సెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ :** భారీవర్షాలకు నిరాశ్రయులైన బేతపూడి గ్రామ పొలిమేరల్లో నివశిస్తున్న నిరుపేద గిరిజనులకు సినీ దర్శకుడు దిలీప్ రాజా గురువారం నిద్రించడానికి చాపలు, ఆహారపొట్లాలు, మినరల్ వాటర్ బాటిల్స్ ను పంపిణిచేశారు. ఈసందర్భంగా ఆయన మీడియతో మాట్లాడుతూ పాములపుట్టల ప్రక్కన,కాలువ గట్టులపైన,చెట్లకింద జీవిస్తున్న యానాది సామాజిక వర్గానికి మానవతాదృక్పదంతో తనకున్నదాంట్లో సాయం చెయ్యడానికి బేతపూడి గ్రామానికీ వచ్చినట్లు తెలిపారు.గతంలో ఇదే సామాజికవర్గానికి చెందిన చంద్రయ్య తీవ్ర అనారోగ్యానికి గురికాగా తానే స్వయంగా వచ్చి చంద్రయ్యకు తెనాలి హాస్పిటల్లో చికిత్స చేపించానని గుర్తు చేశారు.అయినప్పటికీ దురదృష్టవశాత్తు చంద్రయ్య అనారోగ్యంతో మరణించినట్లుగా ఇక్కడ గిరిజనులు తెలిపారని ఆయన విచారం వ్యక్తం చేశారు .కాగా చంద్రయ్య మృతికి సంతాపంగా పాస్టర్ యాకోబుతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించినట్లు దిలీప్ రాజా చెప్పారు."ఫర్ ది లీస్ట్ ఆఫ్ దెమ్ " నినాదంతో సమాజంలో దయనీయ పరిస్థితిలో జీవిస్తున్న నిరుపేదలైన యానాది సామాజి కవర్గానికి తెనాలి,కొలకలురు,,బాపట్ల గ్రామాల్లో తాము సేవలందిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమలో మాజీ కౌన్సిలర్ జూలకంటి బుజ్జిబాబు,మాజీ సర్పంచ్ ఇంటూరి విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరి మృతికి సంతాపం ప్రకటించిన తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం.




పొన్నూరు **సెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ :** సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి (72) గురువారం కన్ను మూశారు. ఊపిరితిత్తుల్లో తీవ్ర ఇన్ఫెక్షన్తో ఢిల్లీలోని ఎయిమ్స్ చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. ఆయన మరణ వార్త విని దేశ నలుమూలల నుంచి సీపీఎం నేతలు ఢిల్లీకి చేరుకుంటున్నారు. ఏచూరి కమ్యూనిస్ట్ పార్టీకి ఒక ఐకాన్ గా వెలుగొందారు. తొలుత ఒక జర్నలిస్టుగా పనిచేసి అంచలంచెలుగా దేశ స్థాయి రాజకీయ నాయకుడిగా ఎదిగి, సామాన్య ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజాగొంతుకలా తన జీవితాంతం పనిచేశారు. ఆయన మృతి పట్ల తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం సంతాపం ప్రకటించింది.

# గొందిరాజుపేట మృతుని కుటుంబానికి డా.జమాల్ ఖాన్ ఆర్థిక సహాయం.




ఎటపాక **సెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం కృష్ణవరం గ్రామ పంచాయితీ గొందిరాజుపేటకు చెందిన నిరుపేద ఐన కౌలూరి సూరిబాబు (41) బుధవారం పశువులను మేపుతూ ప్రమాదవశాత్తు కాలుజారి వాగులో పడి మృత్యువాత పడిన సంగతి విదితమే..కాగా సమాచారాన్ని తెలుసుకున్న ప్రముఖ ఆయుర్వేద వైద్యులు మహమ్మద్ జమాల్ ఖాన్ తన చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సభ్యులు కణితి మధు,దానే రాజు చేతుల మీదగా ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని గురువారం మృతుడు సూరిబాబు భార్య నాగమణికి గొందిరాజుపేటలో అందజేశారు. ఈ కార్యక్రమంలో సున్నం శ్రీను,హరీష్,చిచ్చడి బాలరాజు,ములిశెట్టి నిశాంత్,పాయం మాధవరావు,గొంది శ్రీను ,పద్దం కామయ్య,గొంది నరేంద్ర, బాలరాజు,వెంకటేశ్వర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రవిబాబు కుటుంబాన్ని పరామర్శించిన వైసీపీ నేత అంబటి..



పొన్నూరు **సెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ :** గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం 23 వ వార్డుకు చెందిన రాడ్ బెండింగ్ మేస్త్రి పల్లికోన రవి బాబు ఇటీవల మృతి చెందారు. గురువారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ, ఆ పార్టీ నాయకులతో కలిసి రవిబాబు గృహానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నేత షేక్ నాజర్ తో పాటుఏఎంసీ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, పలువురు పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కంపోస్ట్ యార్డ్ వద్ద రోడ్డుపై ఉన్న వ్యర్థాలు తొలగింపు..



పొన్నూరు **సెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ :** గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణ శివారు కంపోస్ట్ యార్డ్ వద్ద చందోలు రోడ్డు



మార్జిన్లో ఉన్న చెత్త వ్యర్థాలను మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు ఆదేశాల మేరకు తొలగింపు కార్యక్రమాన్ని సిబ్బంది ప్రారంభించారు. ప్రజా రవాణాకు ఇబ్బందిగా ఉన్న వ్యర్థాలను తొలగించి కంపోస్ట్ యార్డులో వేస్తున్నట్లు కమిషనర్ రమేష్ బాబు మీడియాకు తెలిపారు. సచివాలయ శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరి మరణం పార్టీకి తీరనిలోటు.

## రాజవొమ్మంగి మండల సిపిఎం నాయకులు సంతాపం



రాజవొమ్మంగి, **సెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ :**సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం పార్టీకి తీరని లోటని సిపిఎం రంపచోడవరం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు అన్నారు, ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ తో బాధపడుతూ గత కొన్ని రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి గురువారం మృతి చెందిన నేపథ్యంలో సీతారామ ఏచూరి మృతికి పార్టీ నాయకులు సభ్యులు అభిమానులు సంతాపం తెలిపారు,ఈ సందర్భంగా సిపిఎం నాయకులు లోతా రామారావు,కొండ్ల సూరిబాబు,కుంజం జగన్నాథం,రామరాజు,శ్రీను, సత్యనారాయణ,రాజు తదితరులు మాట్లాడుతూ మాట్లాడుతూ,గొప్ప మానవతావాది,మన వాడు,తెలుగువాడు మార్క్సిస్టు మేధావి గ్రేట్ పార్లమెంటేరియన్ ఆర్థిక వేత్త,సిద్ధాంతవేత్త సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం భారత దేశ కమ్యూనిస్టు ఉద్యమానికి పూడ్చలేని లోటని పేర్కొన్నారు,విప్లవ రధసారధికి విప్లవ జోహార్లు అర్పించారు.

# ఇంటర్నేషనల్ పోటీలలో బంగారు పధకం సాధించిన వంశీని, జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులను అభినందించిన ఎంపీ పోరిక బలరాం నాయక్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా **సెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ :** పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్. భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన మోడెం వంశీ అనే పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు యూరప్ ఖండంలోని మాల్టా దేశంలో ఆగస్టు 28 నుండి సెప్టెంబర్ 3 వరకు జరిగిన ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో ఇండియాకు బంగారు పతకం సాధించడం జరిగింది.వచ్చే నెల నాలుగవ తేదీ నుండి 13వ తేదీ వరకు సౌత్ ఆఫ్రికా సన్ సిటీలో జరిగే కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు మోడెం వంశీ ఎంపిక అవ్వడం జరిగింది. ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో గెలుపొందిన మోడెం వంశీని, జిమ్ కోచ్ జివి రామిరెడ్డిని, జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులను, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ అభినందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి తొందరలోనే మోడెం వంశీ ని కల్పించి, అతనిని ఆర్థికంగా ఆదుకునే విధంగా తన వంతు సహకారం అందిస్తానని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రటరీ జివి రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, కోశాధికారి మహంతి వెంకటకృష్ణాజి ( సీనియర్ నేషనల్ పవర్ విక్టర్) ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టర్ మోడెం వంశీ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి




రేపల్లె **సెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈఓపిఆర్డి మల్లికార్జున అన్నారు గురువారం మండలంలోని పేటేరు గ్రామంలో ఎంపీడీవో శివ పార్వతి ఆదేశాల మేరకు అన్ని ప్రాంతాల్లో బ్లీచింగ్ సున్నం చెల్లించారు .మురుగునీరు నిల్వ ఉండకుండా కాలువలను శుభ్రం చేయించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కూర్చున్న భారీ వర్షాలకు చుట్టుపక్కల ప్రాంతమంతా మురుగు వాతావరణం ఏర్పడిందని ప్రజలు తమ ఇంటి పరిసర ప్రాంతాల్లో మురుగునీరు నిలవ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు ఇప్పటికే గ్రామంలో విష జ్వరాలు వచ్చే ప్రమాదం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు ఇటువంటి అనారోగ్యం కలిగిన వెంటనే డాక్టర్లను సంప్రదించాలన్నారు మురుగు వలన దోమలు పెరిగి జ్వరాలు వస్తాయని అక్కడక్కడ డెంగ్యూ వ్యాధులు కూడా వస్తున్నట్లు ప్రజలు తెలియజేస్తున్నారని ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు

# నూతన విద్యార్థుల కోసం కేయు లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసిన ఎఐఎస్ఎఫ్



హసన్ పర్తి మండలం **సెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ :** సిపిజి ఈటి మొదటి దశ కౌన్సెలింగ్ ముగియడంతో విద్యార్థులు వివిధ యూనివర్సిటీలలో రిపోర్టింగ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అడ్మిషన్ ల కోసం నూతనంగా వచ్చే విద్యార్థుల సందేహాలు నివృత్తి చేయడానికి కాకతీయ యూనివర్సిటీలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు. వివిధ జిల్లాల నుండి కాకతీయ యూనివర్సిటీలో అడ్మిషన్ పొందిన విద్యార్థులు ఏఐఎస్ఎఫ్ ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ వద్దకి వచ్చి వారి అనుమానాలు నివృత్తి చేసుకున్నారు.ఈ ఏఐఎస్ఎఫ్ నాయకులు అడ్మిషన్ కోసం పాటించవలసిన ప్రక్రియ, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఎక్కడ ఎలా చేసుకోవాలి, వివిధ డిపార్ట్మెంట్ ల గురించి సమాచారం, హాస్టల్ వసతి తదితర అంశాలపై నూతన విద్యార్థులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉట్కూరి ప్రణీత్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి రవితేజ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# బాధితులందరినీ అన్ని విధాలా ఆదుకుంటాం

## -అర్హులైన వారందరికీ నష్టపరిహారం అందించేలా కృషి చేస్తా

## -ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.





ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, **సెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ :**గతంలో ఎన్నో వరదలను చూశామని కాని ఈసారి వరదలతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య చెప్పారు. అయితే బాధితులను ఆదుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో అధికార యంత్రాంగం అహర్నిశలు పనిచేసి సహాయ చర్యలు కొనసాగిస్తోందని ఆమె పేర్కొన్నారు. గురువారం నాడు నందిగామ మండలంలోని కంచల, అంబారుపేట, ఐతవరం గ్రామాల్లో అధికారులు, కూటమి నేతలతో కలసి పర్యటించారు. ఈ క్రమంలో మాట్లాడుతూ, ఇంతటి విపత్తులో బాధితులను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందన్నారు. చంద్రబాబు ఈ వయసులోనూ ప్రజల కోసం ఎంతో శ్రమిస్తున్నారని, బాధితులకు అన్ని విధాలా సహాయక చర్యలు అందేలా ఆదేశాలు ఇస్తున్నారని అన్నారు. వరద బాధితులకు 25 కిలోల బియ్యం, కిలో కందిపప్పు, లీటరు వంట నూనె, కిలో పంచదార, 2 కిలోల ఉల్లి పాయలు, 2 కిలోల బంగాళా దుంపలను రెండు సంచుల్లో వేసి పంపిణీ చేస్తున్నామన్నారు. కంచల గ్రామంలో స్వయంగా సరుకులను పంపిణీ చేసారు. ప్రతి ఇంటికి నిత్యావసర సరుకుల పంపిణీ 100 శాతం జరిగేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశాము. వరి రైతులు పెద్ద మొత్తంలో నష్టపోయారని ప్రతి రైతుకు నూరుశాతం నష్టపరిహారం అందజేస్తామని తెలిపారు. కంచల చెరువుకు గండి, మెయిన్ రోడ్డుపై గండి పడటం వల్ల ఎటు వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతుందని, భారీ వరదలొచ్చిన ప్రతిసారీ అంబారుపేట-ఐతవరం వద్ద జాతీయ రహదారి బ్లాక్ అవుతుందని దీనికి శాశ్వత పరిష్కారం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. త్వరలో జాతీయ రహదారి ఆరులైన్లుగా విస్తరణ చెందుతున్న నేపథ్యంలో ఈ ప్రాంతంలో ఒక బ్రిడ్జి ప్రతిపాదన తీసుకుని చర్యలు చేపట్టనున్నట్లు తంగిరాల సౌమ్య స్పష్టం చేసారు.

# భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు

## సంతోష్ నగర్ లో అన్నదాన కార్యక్రమం



అమరచింత వనపర్తి జిల్లా **సెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ :** వనపర్తి జిల్లా అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. మున్సిపాలిటీ కేంద్రంలోని పలు వార్డులో వినాయకుని కి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని సంతోష్ నగర్ వినాయకుని వద్ద భక్తులకు నిర్వాహకులు గురువారం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. వినాయకుని వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్ర సత్యనారాయణ, కూరగాయల రాయప్ప, తాయికుమార్, శ్రీహరి తో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.



# మనోధైర్యం కోల్పోవద్దు.. అండగా ఉంటాం..

## -నష్టాలపై కేంద్రానికి సమగ్ర నివేదిక సమర్పిస్తాం.

## -రైతులు, వరద ప్రభావిత ప్రజలతో

## -కేంద్ర హోంశాఖ జాయింట్ సెక్రటరీ

## -అనిల్ సుబ్రహ్మణ్యం నేతృత్వంలోని కేంద్ర బృందం



ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ, **సెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ :**భారీ వర్షాలు, వరదల వల్ల దెబ్బతిన్న రైతులు, ప్రజలు మనోధైర్యం కోల్పోవద్దని.. అండగా ఉంటామని, జరిగిన నష్టంపై కేంద్రానికి సమగ్ర నివేదిక సమర్పిస్తామని కేంద్ర హోంశాఖ జాయింట్ సెక్రటరీ అనిల్ సుబ్రహ్మణ్యం నేతృత్వంలో కేంద్ర బృందం పేర్కొంది. అనిల్ సుబ్రహ్మణ్యం నేతృత్వంలో కేంద్ర బృంద సభ్యులు రోడ్డు రవాణా, హైవేల మంత్రిత్వ శాఖ చీఫ్ ఇంజనీర్ రాకేష్ కుమార్, ఇస్రో - నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్సీ) సైంటిస్ట్ డా. ఎస్వీఎస్పీ శర్మ గురువారం జిల్లాలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. కలెక్టరేట్లో వివిధ శాఖల అధికారుల నుంచి నష్టాల వివరాలు తెలుసుకున్న అనంతరం ప్రకాశం బ్యారేజీని సందర్శించారు. బ్యారేజీ గేట్లను బోట్లు ఢీకొన్న ప్రాంతాన్ని పరిశీలించి.. జరిగిన నష్టాన్ని తెలుసుకున్నారు. బ్యారేజీకి ఎలాంటి ఇబ్బందీ లేకుండా బోట్ల తొలగింపునకు జరుగుతున్న పనులను పరిశీలించారు. బ్యారేజీకి ఇటీవల కాలంలో వచ్చిన వరద పరిస్థితులను ఈఎన్సీ ఎం.వెంకటేశ్వరరావు, జిల్లా కలెక్టర్ డా. జి సృజన కేంద్ర బృందానికి వివరించారు. బుడమేరు డైవర్షన్ ఛానల్ (బీడీసీ)ను పరిశీలించి, గండ్లు పడిన ప్రదేశాన్ని పరిశీలించారు. యుద్ధప్రాతిపదికన గండ్లను పూడ్చిన తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, స్థానిక శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాద్, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరావులతో కేంద్ర బృంద సభ్యులు చర్చించారు. గట్ల బలోపేతానికి చేస్తున్న పనులను పరిశీలించారు. అనంతరం ఇబ్రహీంపట్నం మండలం, ఈలప్రోలులో వరి పంటకు జరిగిన నష్టాన్ని పరిశీలించారు. ఈ గ్రామ పరిధిలో 643 ఎకరాల వరిపంటపై వరదలు ప్రభావం చూపినట్లు వ్యవసాయ శాఖ అధికారులు వివరించారు. జక్కంపూడిలో పర్యటించి వరద ప్రభావిత ప్రజలతో కేంద్ర బృంద సభ్యులు మాట్లాడారు. ఊహించని విపత్తు వల్ల సర్వం కోల్పోయామని.. ప్రభుత్వం సహాయసహకారాలు అందించి ఆదుకుంటోందని, వరదలు తమ జీవితాలకు చాలా నష్టం కలిగించిందని పేర్కొన్నారు. కేంద్ర బృందం వెంట డీఆర్వో వి.శ్రీనివాసరావు, విజయవాడ ఆర్డీవో బీహెచ్ భవానీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ సీతారాం ఏచూరి కి ఎంసిపిఐ(యు) నివాళి..




రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం, **సెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ :** రాజకీయవేత్త, పీడిత వర్గాల ప్రియతమ నేత,సిపిఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం పట్ల ఎంసిపిఐ(యు) ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తుంది. అనారోగ్యంతో పోరాడుతూ ఢిల్లీ ఎయిమ్స్ లో చికిత్స పొందుతూ కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణించారన్న వార్త భారత వామపక్ష శ్రేణులను, శ్రామిక వర్గ ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆయన మరణం వామపక్ష,ప్రజాతంత్ర ఐక్య ఉద్యమాలకు తీరని లోటు. దేశంలో పాలకవర్గాలు ప్రజల మధ్యన కుల మత తత్వాలు బలంగా రుద్దుతున్న ప్రస్తుత పరిస్థితులలో ప్రజలను చైతన్యపరిచి దోపిడీ,అవకాశవాద రాజకీయ విధానాలను ఎండగట్టే ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేసే సమయంలో కామ్రేడ్ ఏచూరి గారి మరణం తీరని నష్టం. దేశ రాజకీయాలలో వామపక్ష రాజకీయ నేతగా క్రియాశీలక పాత్ర పోషించిన ఏచూరి గారు ప్రస్తుత దేశ రాజకీయ పరిణామాలలో ఆయన లేని లోటు తీవ్ర నష్టం. అనారోగ్య మరణానికి ఎంసిపిఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ కమిటీ, మియాపూర్ డివిజన్ కమిటీ, కార్యదర్శులు మైదం శెట్టి రమేష్, ఇస్లావత్ దశరథ్ నాయక్ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ సిపిఎం శ్రేణులకు,వారి కుటుంబానికి సానుభూతిని ప్రకటించారు..

# ఓపెన్ స్కూల్ అడ్మిషన్స్ పై మండల స్థాయి సమావేశం.



పొన్నూరు **సెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ :** సార్వత్రిక విద్యాపీఠం ద్వారా బడి బయట ఉన్న 14 సంవత్సరాలు దాటిన వారికి దూరవిద్య ద్వారా 10వ తరగతి, 15 సంవత్సరాల నిండిన వారికి ఇంటర్మీడియట్ చదువుకుని అవకాశ ఉన్నట్లు పొన్నూరు మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక విద్యావనరుల కేంద్రంలో జరిగిన మండల ప్రధానోపాధ్యాయుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈనెల 15వ తేదీ లోపు అడ్మిషన్స్ చేసుకోవాలని తెలిపారు. సెలవు రోజులలో కూడా పొన్నూరులోని ఏపీ హైస్కూల్ నందు ముఖాముఖి తరగతుల నిర్వహించబడునని మధ్యలో బడి మాని వేసిన విద్యార్థులు, పదవ తరగతి తర్వాత చదువు కొనే వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. సమావేశంలో మండల ఏఐ కోఆర్డినేటర్ వై.సాయి, ఏపీ హై స్కూల్ ప్రిన్సిపల్ అనిల్, పలువురు పాల్గొన్నారు.

# కంచె లేని ట్రాన్స్ ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్ తో మేక మృతి



అమరచింత వనపర్తి జిల్లా **సెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ :** కంచలేని ట్రాన్స్ఫారం వద్ద మేత మేస్తూ ప్రమాదవశాత్తు విద్యుత్ షాగురై మేక మృతి చెందిన సంఘటన వనపర్తి జిల్లా అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని కబరస్థాన్ వద్ద గురువారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. పట్టణంలోని కబురస్థానం వద్ద చాలా రోజులుగా కంచె లేకుండా ట్రాన్స్ఫార్మర్ ప్రమాద భరితంగా మారింది. అటువైపు మూగజీవాలు వెళ్లి ప్రమాదానికి గురవుతున్నాయి. ఓ మేక ట్రాన్స్ఫారం పక్కల మేత మేస్తూ విద్యుత్ షాక్ కు గురై మృతి చెందింది. విద్య శాఖ అధికారుల నిర్లక్ష్యం వలె ఈ సంఘటన జరుగుతున్నాయని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. వెంటనే ట్రాన్స్ఫర్ మనకు కంచె ఏర్పాటు చేయాలని పట్టణవాసులు డిమాండ్ చేస్తున్నారు.

# ఏచూరి మరణం దళిత అణ గారిన వర్గాలకు తీరని నష్టం....

## -బొంకూరి మధు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్

## -ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం....



రామగుండం **సెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ :** భారత కమ్యూనిస్టు పార్టీ ( మార్క్సిస్ట్ ) సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కమ్యూనిస్టు పార్టీ జాతీయ నాయకులు, సీతారాం ఏచూరి మరణం దళిత అణగారిన వర్గాలకు తీరని నష్టమని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి, మధు అన్నారు. దళిత అణగారిన వర్గాలను ఏకతాటిపై తీసుకువచ్చి,వామపక్ష పార్టీలు, నీల్, లాల్ జెండాలు కలిసి పనిచేయాలని ఆశించిన దళిత అనగారిన వర్గాల పక్షపాతి సీతారాం ఏచూరి అని అన్నారు. ప్రజా కంటక ప్రభుత్వాలపై తన వాగ్దాటితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ముచ్చెమటలు పట్టించిన,సీతారాం ఏచూరి మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ జోహార్లు అర్పించారు.

## సిపిఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి కి ఘన నివాళి



రేపల్లె సెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ : సిపిఎం అఖిల భారత ప్రధానకార్యదర్శి సీతారాం.ఏచూరి గారికి ఘనమైన నివాళులు. అర్పించారు..సీపీఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్.భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్టు) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి(72) కన్నుమూశారు ఆయన లేని లోటు పార్టీకి తీరని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్వాసకోస,ఇతర ఆరోగ్య సమస్యలతో ఢిల్లీలోని ఆలిండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) లో ఆయన చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.ఏచూరి సర్వేశ్వర సోమయాజులు,కల్పకం దంపతులకు 1952 ఆగస్టు 12న చెన్నై లో జన్మించిన సీతారాం ఏచూరి,1974లో ఎస్ఎఫ్ఐ చేరారు.1975లో సిపిఎం ప్రాధమిక సభ్యత్వంను తీసుకున్నారు. 1985లో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యునిగా ఎన్నికైయ్యారు.ఆయన కమ్యూనిస్టు ఉద్యమంలో చెరగని ముద్ర వేసుకున్నారు.విద్యార్థి ఉద్యమం నుంచి నాయకత్వ స్థానంలోకి వచ్చిన ఆయన అంచెలంచెలుగా ఎదిగి జాతీయస్థాయి నాయకుడిగా ఎదిగారు.2005 నుంచి 2017 వరకు రాజ్యసభ ఎంపీగా పనిచేశారు.సీతారాం విద్యాభ్యాసం హైదరాబాద్ లో సాగింది.ఆ తర్వాత ఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్స్ కాలేజీలో ఆర్థికశాస్త్రంలో బీఏ,జవహర్ లాల్ వర్సిటీలో ఎంఏ పూర్తి చేశారు. సీతారాం ఏచూరి మరణం దేశంలో పీడిత ప్రజలు వర్గ పోరాటాలకి తీవ్రమైన లోటు అని, తుదిశ్వాస విడిచే వరకు మార్క్సిస్ట్ దృక్పథంతో,సోషలిజం లక్ష్యంగా పనిచేశారు,దేశంలో ప్రజల మధ్య మతం,కులం పేరుతో చీలికలు తేస్తూ అధికారమే లక్ష్యంగా నడుస్తున్న నేటి రాజకీయాలా తరుణంలో,ఆయన నాయకత్వంలో అనేక సవాళ్లను ఎదుర్కొని ప్రజా ఉద్యమాలు నిర్వహించడంలొ ఏచూరి గారు విజయవంతమయ్యారని, ఆయన భౌతిక కాయాన్ని కూడా వైద్య పరిశోధనల కోసం ముందుగానే ప్రజలకు అంకితం చేశారనీ ఘనమైన నివాళులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నేతలు కేవీ. లక్ష్మణరావు,కె.రమేష్,బి.ధర్మరాజు,కె. వెంకట్,యు.రామకృష్ణ,ఎం. వెంకటేశ్వరరావు,వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు

## ప్రజల ప్రాణాలను గాలికి వదిలేసిన ప్రభుత్వాలు మున్సిపల్ అధికారులు.



హసన్ పర్తి మండలం సెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ : వరంగల్ నగర పరిధిలోని 65 డివిజన్ ఎల్లాపూర్ ఇందిరా కాలనీ లో గజ్జి కుక్కలు మరియు కోతులు పందులు మనుషులపై దాడి చేస్తున్న ఎన్నిసార్లు మున్సిపల్ అధికారులకు చెప్పిన పట్టించుకోకుండా ఉండడం వల్ల గత రెండు రోజుల క్రితం జన్ను సహర్ష్ తండ్రి నాగరాజు తన కుమారుడు కాలనీలో గల వినాయకుని మంటపానికి పిల్లలతో సంతోషంగా ఆడుకుందామని వెళ్తున్న సమయంలో కొన్ని కోతులు సహర్షపై దాడి చేయడంతో దగ్గరగా ఉన్నటువంటి రేనుకుంట్ల కవిత గట్టిగా అరవడంతో కోతులు పిల్లవాణ్ణి విడిచి వెళ్లిపోయాయి తర్వాత పిల్లవాణ్ణి పరిశీలించగా వీపువెనుక భాగమున కోతులు దాడి చేయగా గాయాలయ్యాయి చికిత్స నిమిత్తం ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు, గ్రామాలలో కుక్కల తోటి, కోతుల తోటి,చాలా ఇబ్బందులు పడుతున్నారు బయటికి వెళ్లాలంటేనే భయం కోతులు దాడి చేస్తాయో, కుక్కలు దాడి చేస్తాయో నన్న భయం, బిక్కు బిక్కు మంటూ గ్రామ ప్రజలు కాలాన్ని వెల్లదీస్తున్నారు, గ్రామాలలో వ్యవసాయ పనుల నిమిత్తం ఉదయాన్నే 9 గంటలకు వెళ్లి సాయంత్రం ఆరు గంటల వరకు మళ్లీ ఇంటికి వస్తారు ఇంటికి వచ్చేసరికి కోతుల వీరంగం, ఇంటిలో ఉన్నటువంటి చెట్లను, సామాన్లను, చిందర వందరగా చేస్తున్నాయి,ఈదే సమయంలో కుక్కల బెడద చాలా తీవ్రంగా ఉంది ఇంట్లో ఎవరు లేని సమయాన ఇంటి ఆవరణలో గాని బాత్రూంలో గాని ఆటలాడుతూ మలవిసర్జన చేస్తూ ఇంటిని పరిసరాలను అపరిశుభ్రతను చేస్తున్నాయి ఈ కుక్కలు పూర్తిగా వైరస్ తో రోగాలతో వంటి నిండా గాయాలతో ముట్టుకుంటే ఊడిపోయే చర్మంతో ఉన్నాయి ఈ కుక్కలు ఇంటి పరిసరాలలో బాత్రూంలో పండుకోవడం వల్ల వాటిని బయటకి వెళ్లగొట్టే క్రమంలో మనుషులపై



దాడులు చేస్తున్నాయి ఇలాంటి కుక్కలు మనుషులపై దాడులు చేయడం వలన మనుషులు నానా రోగాలకు గురవుతున్నారు, ఈ కుక్కలు పండుకున్న స్థలంలో భరించలేని వాసన గ్రామంలో కొంతమందికి జ్వరాలు కూడా వస్తున్నాయి,కనుక ప్రభుత్వాలు ప్రభుత్వంలో పని చేస్తున్న అధికారులు రాజకీయ నాయకులు కుక్కలపై, కోతులపై నిర్లక్ష్యాన్ని చూపకుండా అధికారులు ఇప్పటికైనా ప్రజలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం స్పందించి ఈకుక్కలు,పందులు,కోతులనుండి ప్రజలకు అంటూ వ్యాధులు సోకే అవకాశం ఉంది కనుక ఈ డివిజన్ కార్పొరేటర్ దివ్య రాణి ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కారం దిశగా కృషి చేయాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో సమావేశం......



రామగుండం సెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ : మంథని ఎల్లమ్మ గుడి ఆవరణలో గోగుల రాజరెడ్డి అధ్యక్షతన 27 సెప్టెంబర్ హైదరాబాదులో జరిగే ఉద్యమకారుల ఆత్మీయ సన్మానానికి తెలంగాణ మలిదశ ఉద్యమ కారులందరూ హాజరుకావాలని, గత పదేళ్లలో కెసిఆర్ దొర గద్దెనెక్కేవరకు తెలంగాణ ఉద్యమకారులను వాడుకొని ,గద్దెనెక్కాక ఉద్యమకారులకు మోసం చేశాడని, రాష్ట్ర అధ్యక్షుడు సీమ సీనన్న నాయకత్వంలో ఉద్యమకారులు కేసీఆర్ మెడలు వంచి పక్కన కూర్చోబెట్టారని ,తెలంగాణ ఉద్యమకారులను నిర్లక్ష్యంగా మాట్లాడి నిర్లక్ష్యం చేసినందుకు కెసిఆర్ కుటుంబాన్ని ఇంట్లో కూర్చోబెట్టారని, ఒక్క కుటుంబమే లబ్ధి పొందిందని కేసీఆర్ కు తగిన బుద్ధి చెప్పారని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు ఎక్కేటి అనంతరెడ్డి, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం, దేవి లక్ష్మీ నరసయ్య, అధిక సంఖ్యలో ఉద్యమకారులు పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరి మృతికి అమరచింతలో సిపిఎం నాయకుల సంతాపం



అమరచింత వనపర్తి జిల్లా సెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ : సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం సిపిఎం పార్టీకే కాక ఈ దేశానికి దళిత అణగారిన మైనార్టీ వర్గాలకు తీరని నష్టమని ఆ పార్టీ జిల్లా నాయకులు అజయ్, బుచ్చన్న అన్నారు. గురువారం ఆయన అనారోగ్యంతో మృతి చెందడం పట్ల వారు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలోని ఐదవ వార్డులో సీతారాం ఏచూరికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ సీతారాం విద్యాభ్యాసమంతా హైదరాబాదులో జరిగిందన్నారు. ఆయన కుటుంబానికి తెలంగాణ ఆంధ్ర తో ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. తెలంగాణ ఉద్యమం సమయంలోనే ఆయన ఢిల్లీకి వెళ్లి ఉద్యమం బాట పట్టారని అన్నారు. తెలంగాణ ఉద్యమానికి సీతారాం ఏచూరికి ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. ప్రపంచ దేశాలు పర్యటించి కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి ఆయన కృషి చేశారని అన్నారు. దళిత గిరిజన మైనార్టీ వర్గాలకు తీరని నష్టమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బుచ్చన్న శ్యాంసుందర్ విజయ్ రవి తో పాటు పలువురు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి, మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ కార్మికులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోండి.....

**- గోలివాడ ప్రసన్న కుమార్ డిమాండ్....**



రామగుండం సెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ : స్థానిక గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మొదటగా గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర కార్మికులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ బి.జనక్ ప్రసాద్ ఇచ్చిన హామీలను వీడియో ద్వారా ప్రదర్శించారు. అనంతరం మాట్లాడుతూ " సింగరేణి కాలరీస్ కంపెనీ పుట్టినప్పటి నుండి కార్మికులు వారి చెమటను, రక్తాన్ని చిందించి లక్షల కోట్ల రూపాయలు కంపెనీకి, ప్రభుత్వానికి ఆదాయాన్ని ఆర్జించి పెట్టారని, లక్ష మందికి పైగా కార్మికులు నేడు రిటైర్మెంట్ తరువాత వచ్చే పెన్షన్ లతో దీనావస్తలో జీవనం సాగిస్తున్నారని, ఇప్పటికి కేవలం 300 రూపాయలు, 1000 రూపాయల పెన్షన్ అందుకునే కార్మికులు, వారిపై ఆధారపడ్డ కుటుంబాలు ఉన్నాయని, ప్రస్తుతం 70,75 సంవత్సరాల వయస్సులో కుటుంబ పోషన కోసం కూలీ పనులకు, ఏదైనా దుకాణాలలో పనివాళ్లుగా సింగరేణీ రిటైర్డ్ కార్మికులు పని చేస్తున్నారని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా రిటైర్ అయిన ప్రతీ సింగరేణి కార్మికునికి వృద్ధ వయసులో గౌరవప్రదంగా జీవించేలా వారందరికి కనీస పెన్షన్ 18,000 రూపాయలు చేయాలని, అలాగే 20,000 మందికి పైగా సింగరేణి కార్మికులు మారుపేర్లతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారి కుటుంబ సభ్యులు సింగరేణి ఆసుపత్రిలో వైద్య సదుపాయాలు పొందడానికి, పెన్షన్లు తీసుకోడానికి, ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సింగరేణీ కార్మికుల పిల్లలు వారసత్వ ఉద్యోగాల కోసం తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. మానవతా దృక్పధంతో సింగరేణీ కార్మికుల మారు పేర్ల సమస్యను పరిష్కరించాలని అన్నారు. అంతేకాకుండా సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచి కోల్ ఇండియాలో ఇస్తున్న విధంగా హైపవర్ వేతనాలు ఇవ్వాలని, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కోటి ఇరవై లక్షల మంది సంఘటిత అసంఘటిత కార్మికులకు ఇప్పుడు వస్తున్న వేతనాలతో నెల గడవడం చాలా కష్టతరం అవుతున్నదని, నెలకు వారు అప్పులు చేయకుండా జీవించలేని పరిస్థితులు ఏర్పడ్డాయని, సంఘటిత అసంఘటిత కార్మికుల వేతనాలపై ఒక కమిటీని వేసి, వారి జీవన ప్రమాణాలు పెరిగే విధంగా, వేతనాలు పెంచడానికి కృషి చేయాలని అన్నారు. సింగరేణి సంస్థ తెలంగాణ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి కి జీవనాడి అని, తెలంగాణ రాష్ట్రం లో 16 అసెంబ్లీ, 3 ఎంపీ స్థానాలలో విస్తరించి ఉన్నదని, అన్ని నియోజనవర్గాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా ప్రజలు అఖండ మెజారిటీతో గెలిపించారని, ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకొని సింగరేణి కార్మికుల సమస్యలను, కాంట్రాక్టు కార్మికుల సమస్యలను, సంఘటిత అసంఘటిత కార్మికుల సమస్యలను రాష్ట్ర సీయం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించడానికి కృషిచేయాలని బి.జనక్ ప్రసాద్ కి గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర పత్రికా ముఖంగా బహిరంగ లేఖ విడుదల చేయడం జరిగింది.. ఈ పత్రికా విలేకరుల సమావేశంలో ఎన్సీపీ పార్టీ జిల్లా నాయకులు చెన్నూరి నాగరాజు, విద్యార్థి నాయకులు నాగుల శివకుమార్, యువజన నాయకులు మొలుగూరి మహేష్, కుమ్మరి నాగార్జున, అక్కపెల్లి చంద్రశేఖర్ ఆజాద్, పొడిషెట్టి మణిదీప్, మహిళా నాయకురాళ్లు గోలివాడ సరిత, గుంటి విజయలక్ష్మి, బద్రి లక్ష్మి, మామిడిపల్లి రాజేశ్వరి, ఇరుకుల్ల లక్ష్మీ, కాంపెల్లి శంకరమ్మ, దానవేన రమ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లో స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌కు కో ఆర్డినేటర్ గా నియమించేవరకు ఆటలు వద్దు....


### స్పోర్ట్ష్ సూపర్ వైజర్ తో కాదు కో ఆర్డినేటర్ తో ఆటల పోటీలు నిర్వహించాలి....

### గోదావరిఖని సింగరేణి స్టేడియంలో క్రీడాకారులతో కలిసి నిరసన వ్యక్తం చేసిన గుర్తింపు సంఘం ఏఐటీయుసి.....



రామగుండం సెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ : సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లో గురువారం నుంచి ప్రారంభం కావలిసిన స్పోర్ట్ష్ అండ్ గేమ్స్ కు కో ఆర్డినేటర్ నియమించకుండా, స్పోర్ట్ష్ సూపర్వైజర్ తో క్రీడా పోటీలను నిర్వహించేందుకు యాజమాన్యం సిద్ధం కాగా, దీనిని వ్యతిరేకిస్తూ గుర్తింపు సంఘం ఏఐటీయుసి ఆర్జీ వన్ బ్రాంచి కమిటీ ఆధ్వర్యంలో గోదావరిఖని సింగరేణి స్టేడియంలో క్రీడాకారులతో కలిసి నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమం లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి గుర్తింపు సంఘం ఉప ప్రధాన కార్యదర్శి వై.వి రావు, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు పాల్గొని మాట్లాడుతూ. సింగరేణి ఆర్జీ వన్ యాజమాన్యం గోదావరిఖని లో జరిగే ఆటల పోటీలను స్పోర్ట్ష్ కో ఆర్డినేటర్ ను నియమించకుండా ఏక పక్షంగా నిర్ణయం తీసుకుంటే ,ఏఐటియుసి యాజమాన్యం తీరును వ్యతిరేకిస్తూ క్రీడా కారులతో కలిసి నిరసన వ్యక్తం చేయడం జరిగిందని వారు తెలిపారు. గత విధానాన్ని అమలు చేయాలని ఆర్జీ వన్ యాజమాన్యం ను ఏఐటియుసి కోరినప్పటికీ ని యాజమాన్యం గుర్తింపు సంఘం ఏఐటీయుసిని పట్టించుకోకుండా ఏక పక్ష నిర్ణయం తీసుకుందని, అందుకే ఆటల పోటీలను బహిష్కరించాలని కార్మికులకు క్రీడా కారులకు పిలుపు నివ్వడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి స్వంత నిర్ణయాలు మానుకొని, కోడ్ ఆఫ్ డిసీప్లేన్ ననుసరించి ఆర్జీ వన్ ఏరియా లో కోల్ ఇండియా లో పాల్గొన్న క్రీడా కారున్ని కో ఆర్డినేటర్ గా నియమించి, ఆయన ఆధ్వర్యంలో వివిధ రకాల ఆటలకు కేప్టెన్ లు గా నియమించి ఆటల పోటీలను నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా క్రీడా కారులకు ఆటల పోటీలలో పాల్గొనేందుకు ప్రాక్టీస్ కోసం డ్యూటీ లలో రిలీవ్ సౌకర్యం కల్పించాలని, క్రీడా సామాగ్రి ని అందించాలని వారు డిమాండ్ చేశారు, లేనిచో ఏఐటియుసి ఆధ్వర్యంలో మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఇంకా ఈ నిరసన కార్యక్రమం లో ఏఐటియుసి నాయకులు మాదన మహేష్, బోగ సతీష్ బాబు, గండి ప్రసాద్, సిద్దమల్ల రాజు, దొంత సాయన్న, ఎం చక్రపాణి, నాయిని శంకర్, తో పాటు ఆయా గనుల పిట్ కార్యదర్శులు రామస్వామి , వెంకన్న, ప్రభుదాస్, సంపత్, వెంకట స్వామి, బలుసు రవి, నాయకులు ఆరెల్లి రాజేశ్వరరావు, గొడిశెల నరేష్, పొన్నం రంజిత్ , తాళ్ళపెల్లి శ్రీనివాస్,పెరుమాండ్ల రమేష్ గౌడ్, రఘు మనోజ్, మడ్డి కిరణ్, చంద తిరుపతి, చీకటి అంజయ్య, మరియు క్రీడా కారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి గుడి నిర్మాణం,



పటాన్చెరు నియోజకవర్గం, సెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ : పటాన్చెరువు నియోజకవర్గ పరిధిలోని తెల్లాపురం గ్రామం నందు, శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి వారి గుడి నిర్మించబడుతున్న, గుడి యొక్క కమిటీ సభ్యులు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారిని గుడి నిర్మాణమునకు సహకరించవలసిందిగా కోరినందుకు ఈరోజు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తన సహృదయంతో భక్తి భావంతో, శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి నిర్మాణమునకు తన వంతు సహాయంగా, రెండు లక్షల యాభై వేల రూపాయల, (2,50,000) చెక్కును ఆలయ కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది.


## అడవిపర్రల్లో లాగని ముంపు నీరు.

### ఆందోళనల్లో రైతులు.



మొగల్తూరు సెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ : దాన్యాగారంగా పేరొందిన రామన్నపాలెం అడవిపర్రలో భారీ వర్షాల ముంపు నీరు లాగక రైతులు తీవ్రంగా సతమతమవుతున్నారు. ఈ సార్వా సాగుకు నాటిన వరి నాట్లు అధిక వర్షాల ప్రభావంతో సాగు ఆరంభంలోనే నాట్లు కుళ్ళి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం 80 శాతం సబ్సి డిపై వరి విత్తనాలు ఇవ్వడంతో వెదజల్లే పద్ధతిలో మరో సారి నాట్లు వేశారు. అయితే సుమారు 6 రోజులు పాటు ఎడతెరపు లేని వరాల కారణంగా రెండవ సారి వేసిన వరి నాట్లు కుళ్ళిపో యాయి. దీంతో రైతులకు ఎకరాకు రూ.20 నుండి 23 వేలు వరకూ నష్టం వాటిల్లినట్టు అగ్రామ రైతు యాతం పాండురంగారావు, మేకల్ల పరుశరామ్లు తెలిపారు. అడవిపర్రను అనుకుని ఉన్న దర్భరేవు డ్రెయిన్ ప్రక్షాలనకు నోచుకోకపోవడంతో ప్రతీ ఏటా డ్రెయిన్ అటుపోటుల ప్రభావంతో నష్టాలు చవి చూడాల్సి వస్తుందని రైతులు వివరించారు. రెండు సార్లు ఊడ్పులు చేసి నష్టపోరు న ప్రతీ రైతుకు ఎకరాకు ప్రభుత్వం ప్రకటించిన రూ.6.800లు తక్షణమే విడుదల చేయాలని రామన్నపాలెం 1వ రైతు భరోసా కేంద్ర పరిధిలో ఇబ్బందులు పడుతున్న రైతులకు దర్భరేవు ప్రక్షాళన చేయాలని ఆగ్రామ రైతులు కోరుతున్నారు.

## సిపిఎం అగ్రనేత సీతారాం ఏచూరి కన్నుమూత




హసన్ పర్తి మండలం సెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ : సిపిఎం అగ్రనేత, జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి (72) కన్నుమూశారు. ఊపిరి తిత్తులలో ఇన్ పెక్షన్ తో గత నెల 19 నుండి డిల్లీలోని ఎయిమ్స్ లో చికిత్స పొందుతున్న సీతారాం ఏచూరి పరిస్థితి విషమించడంతో తుదిశ్వాస విడిచారు.దీంతో దేశ వ్యాప్తంగా ఆయన మృతితో కమ్యూనిస్టు వర్గాలలో తీవ్ర విషాదం నెలకొంది. ఆంద్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సీతారాం ఏచూరి అంచెలంచెలుగా ఎదిగి సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వరకు ఎదిగారు.పార్లమెంటు సభ్యులుగా సేవ లందించారు. ఆయన అకాల మృతి పట్ల ఉమ్మడి వరంగల్ జిల్లా, హనుమకొండ జిల్లా సిపిఐ, సిపిఎం నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

## నందిగామలో వరద బాధితులకు బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ.



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, సెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ : వరద బాధితులకు బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ నందిగామ వరద ముంపు కు గురై ఇళ్ళు మునిగిన మున్సిపల్ కార్మికులకు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బియ్యం నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఇటీవల కురిసిన వర్షాల వల్ల ముంపుకు గురై ఇళ్ళు మునిగిన మున్సిపల్ కార్మికులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టు సంఘ నాయకులు ఆకుల వెంకట నారాయణ,సిఐటియు జిల్లా నాయకులు కే గోపాల్ మాట్లాడుతూ నందిగామ అనాసాగరం,పాత కొత్త హరిజనవాడ,రైతు పేట డౌన్ లలో వందలాది ఇల్లు ముంపుకు గురయ్యాయని ప్రభుత్వం ఇటువంటి సహాయక చర్యలు చేపట్టకపోవడం శోచనీయమన్నారు.ఇప్పటికైనా విజయవాడ పట్నంలో ఇచ్చిన విధంగా నందిగామలో నేటి మునిగిన ఇల్లు అన్నింటికీ రిపేరుకు 25వేలు మరియు నిత్యవసర సరుకులు పంపిణీ చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉడుతా భక్తిగా దాతల సహకారంతో కొద్దిమంది మున్సిపల్ కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందని దీనికి సహకరించిన దాతలు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు,సామాజిక కార్యకర్త కొరకంటి హనుమంతరావు,సిఐటియు నాయకులు కర్రి వెంకటేశ్వరరావు, వేల్పుల ఏసోబు,యుటిఎఫ్ నాయకులు కొంచెం లక్ష్మీనారాయణ,మహేశ్వర వెంకటేశ్వరరావు,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జి.గోపి నాయక్, ఎం శ్రీను, మున్సిపల్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్ నరేష్,సైదా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డి ఇంటి మీద దాడి చేయడం హేయమైన చర్య..



రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం, **సెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ :** ఆంధ్రా గుండాలతో అరికెపూడి దాడులకు పాల్పడటం పై ఆగ్రహం, సంస్కార హీనుడు అరికెపూడి గాంధీ. ప్రజాప్రతినిధిగా ఉంటూ మాట్లాడాల్సిన మాటలు అవేనా..? ప్రజలు అందుకేనా గెలిపించింది..? నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకపోతే తాట తీస్తాం బ్రోకర్లు ఎవరో ప్రజలకు తెలుసని స్పష్టం అరికెపూడికి దమ్ముంటే రాజీనామా చేసి మాట్లాడాలని సవాల్,కాంగ్రెస్ కండువా కప్పుకోలేదని ఊసరవెల్లిలా మాటలు మార్చుతున్నారని మండిపాటు,ఎమ్మెల్యే అరికెపూడిపై భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ ధ్వజం బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటి పై శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అనుచరులు దాడికి పాల్పడటం హేయమైన చర్య అని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ అన్నారు. ఆంధ్రా గూండాలను దాడికి ఉసి గొల్పిన అరికెపూడి గాంధీ తీరు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని సూచించారు. బూతులతో పాడి కౌశిక్ ను తిట్టారని, అదే మాటలు తాము అనలేక కాదని, తమకు సంస్కారం ఉంది అని వెల్లడించారు. అరికెపూడి గాంధీ ఓ సంస్కార హీనుడని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీలో చేరింది వాస్తవాం కాదా..? అని నిలదీశారు. మగాడిలా రాజీనామా చేసి గెలవాలని డిమాండ్ చేశారు. భారాసలో గెలిచి కాంగ్రెస్ లో చేరిన అరికెపూడి చెప్పేవన్నీ శ్రీరంగ నీతులు చేసేవన్ని సవట పనులు అని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. భారాస నేతలను నోటికి ఏది వస్తే అది అంటే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. గురువారం రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. ఓ ప్రజాప్రతినిధిగా ఉంటూ మాట్లాడాల్సిన మాటలు అవేనా అని గాంధీని ప్రశ్నించారు. అరికెపూడికి కొంచెం సంస్కారం ప్రసాధించాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నట్లు వెల్లడించారు. ఏది పడితే అది మాట్లాడితే ప్రజలు తరిమి తరిమి కొడతారని హెచ్చరించారు. శేరిలింగంపల్లి ప్రజలకు ఇప్పుడిప్పుడే నీ బుద్ధి తెలుస్తుందన్నారు. కాంగ్రెస్ లో చేరిన నువ్వు ప్రతిపక్ష పార్టీపలో ఉన్నట్లు ఎలా అవుతుందని నిలదీశారు. ముందు శేరిలింగంపల్లి ప్రజలకు క్షమాపణలు చెప్పాలని కోరారు. ప్రజలను మోసం చేసి ఓట్లు వేయించుకున్నారని ధ్వజమెత్తారు. భారాసను విమర్శించే అర్హత అరికెపూడి గాంధీకి లేదని రవీందర్ యాదవ్ అన్నారు. గులబీ శ్రేణులు చూస్తూ ఊరుకోరని, నోరు అదుపులో పెట్టుకుంటే మంచిదని హెచ్చరించారు. బ్రోకర్ లు ఎవరో శేరిలింగంపల్లి ప్రజలకు బాగా తెలుసని వెల్లడించారు. త్వరలోనే తగిన బుద్ధి చెప్పేందుకు భారాస కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని రవీందర్ యాదవ్ అన్నారు..

## కామన్ వెల్త్ క్రీడలకు ఎంపికైన సెయింట్ ఆన్స్ విద్యార్థి





వేటపాలెం, **సెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ :** సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ చీరాలలో ఎంబీఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్న సయ్యద్ ఖాజావలి 2026లో జరగబోయే కామన్వెల్త్ క్రీడల్లో అర్హత సాధించినంచినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామ కృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో గురువారం నిర్వహించిన అభినందన కార్యక్రమంలో సయ్యద్ ఖాజావలిని పూలమాలలు వేసి కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె జగదీష్ బాబు మాట్లాడుతూ ఇటీవల జెఎన్టియు కాకినాడ యూనివర్సిటీ ఫార్మేషన్ డే రోజు ఖాజావలిని అప్రిసియేషన్ చేస్తూ ఫర్ఫార్మెన్స్ ఇన్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అవార్డు ప్రదానం చేసినట్లు తెలిపారు. అనంతరం వ్యాయామ ఉపాధ్యాయుడు అన్నం శ్రీనివాసరావు మాట్లాడుతూ సయ్యద్ ఖాజావలి ఇటీవల పంజాబ్ రాష్ట్రంలోని పటియాలాలో జరిగిన జాతీయ జూనియర్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో వివిధ విభాగాల్లో రెండు బంగారు, రెండు వెండి మెడల్స్ ను సాధించినట్లు తెలిపారు. అనంతరం భారతదేశం తరపున యూరప్ లో జరిగిన అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ వరల్డ్ క్లాసిక్ అండ్ ఎక్విప్డ్ జూనియర్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ మాల్టా 2024 పోటీలలో బ్రాంచ్ మెడల్ సాధించి కామన్వెల్త్ క్రీడలకు ఎంపికైనట్లు తెలిపారు. అంతరం ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ ఇమ్మానియేల్ మాట్లాడుతూ ఖాజావలి చీరాల మండలం ఇపురుపాలెం గ్రామానికి చెందిన వాడిని తను సాధించిన ఈ ఘనత ఎంతో సంతోషదాయమన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థులు ఆనందోత్సవాల మధ్య వేడుకలు నిర్వహించి బాణాసంచా పిలిచి ఖాజావలికి కళాశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు. కళాశాల యాజమాన్యం సయ్యద్ ఖాజావలికి 30వేల రూపాయల నగదును బహుకరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ సి సుబ్బారావు, మేనేజర్ ఆర్మీ రమణమూర్తి, వివిధ విభాగాధిపతులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## చేవెళ్ల కాలే యాదయ్య నీ మర్యాదపూర్వకంగాద కలిసిన మోమిన్ పెట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ .



వికారాబాద్ జిల్లా ప్రతినిధి **సెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ :** వికారాబాద్ జిల్లా పరిధిలోని మోమిన్పేట్ సిఐ నవీన్ కుమార్ చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యను మర్యాదపూర్వకంగా పూల బొకే అందించి మోమినిపేట సర్కిల్లో ఉన్న సమస్యలన్న ప్రతి పోలీస్ స్టేషన్ కు వెళ్లి పోలీస్ స్టేషన్కు వచ్చిన సమస్యలు తీర్చిదిద్దుతానని సిఐ నవీన్ కుమార్ ఎమ్మెల్యేతో మాట్లాడారు. ఎమ్మెల్యే కాలే యాదయ్య సిఐ నవీన్ కుమార్ కు ధన్యవాదాలు తెలిపారు.

## ఎమ్మెల్యే కొండయ్య పై అసత్య ప్రచారం మానుకోవాలి: నాసిక వీరభద్రయ్య



వేటపాలెం, **సెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ :** ఇటీవల ఒక ప్రముఖ దినపత్రికలో స్థానిక ఎమ్మెల్యే మద్దూరి మాలకొండయ్య పై నిరాధారమైన అసత్య ప్రచారాలు ప్రచురిస్తూ ప్రజల్లో అనుమానాలు రేకత్తే విధంగా చేసి, చీరాల నియోజకవర్గ అభివృద్ధికి అడ్డంగా కొందరు మారుతున్నారని వారు ఇలాంటి చర్యలను మానుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు నాసిక వీరభద్రయ్య హెచ్చరించారు. గురువారం ఆయన నివాసం వద్ద పలువురు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాసిక వీరభద్రయ్య మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా వరదలకు అతలాకుతలమైన విజయవాడ నగరంలో సహాయక చర్యలు నిమగ్నమైన ఉన్న తమ ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పై నిరాధారమైన ఆరోపణలతో పత్రికలో వచ్చిన కథనాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. చీరాల నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న తమ ఎమ్మెల్యే మాల కొండయ్య పై దుష్ప్రచారం చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా లేనిపోని తప్పుడు కథనాలు ప్రచురిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్థసారథి, శ్రీనివాసరావు, కవిత, మల్లేశ్వరి, సాంబశివరావు, బాలచంద్ర, శ్రీహరి, కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు,

# రాహుల్ గాంధీ హిందూ దేవుళ్ళపై చేసిన వ్యాఖ్యలను ఖండించిన బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి

### -రాహుల్ వ్యాఖ్యలను కాంగ్రెస్ నాయకులు సమర్థిస్తారా?
### -బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి



**సెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ :** హిందూ దేవుళ్ళపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లైషిన్ కాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఆయన వనపర్తి జిల్లా అమరచింత మండలంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకిష్టం పల్లి గ్రామంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాహుల్ గాంధీ అయోధ్యలో దేవుడు లేడని రాముడు లేడంటూ శక్తి పీఠాల్లో దేవతలు లేరనడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఈ దేశంలోని హిందూ దేవతల హిందూ దేవుళ్లను దేవతలను విమర్శిస్తూ కోట్లాది హిందువుల మనోభావాలు దెబ్బతీస్తున్నారు రాహుల్ గాంధీకి ఈ దేశంలో ఉండే అర్హత లేదన్నారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ దేశంలో కాంగ్రెస్ నాయకులు గుళ్ళకు గోపురాలకు తిరిగి పూజలు చేస్తారని హిందూ దేవుళ్లను దేవతలను ఆరాధిస్తారని మరి మీ నాయకుడు చేసిన వ్యాఖ్యలను మీరు ఎలా సామార్థిస్తారని ఆయన సూటిగా ప్రశ్నించారు. శక్తి పీఠాల్లో ఉన్న జోగులాంబ అలాగే దేశంలో ఉన్న 18 శక్తి పీఠాల లో దేవతల్లి లేరని ఆయన విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులు నిజంగా హిందూ దేవుళ్లను పూజిస్తే రాహుల్ గాంధీ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేయాలని ఆయన వారిని కోరారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకులు నోరు మెదకపోవడంపై ఆయన అనుమానం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ ఇలాగే వ్యవహరిస్తే ఈ దేశంలో కాంగ్రెస్ పార్టీ మనుగడకే ముప్పు వాటి ఉంటుందని ఇది గుర్తుంచుకొని ఆయన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున చేసే వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

### మక్తల్ లో 50 వేల సభ్యత్వ టార్గెట్ ను పూర్తి చేస్తాం



భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు అలాగే పాలమూరు ఎంపీ డీకే అరుణ ఆదేశాల మేరకు మక్తల్ నియోజకవర్గం లో 50 వేల సభ్యత్వం టార్గెట్ ను త్వరలో పూర్తి చేస్తామని బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన అమరచింత మండలం లోని నాగల్ కడుమూరు అమరచింత కొంకన్వాని పల్లి పామిరెడ్డిపల్లి చంద్ర నాయక్ తండా మస్తీపురం సింగంపేట మల్ల ధర్మపురం చింతరెడ్డిపల్లి గ్రామాలలో స్థానిక బిజెపి నాయకులతో కలిసి ఆయన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రతి గ్రామంలో అనూహ్యంగా బిజెపికి ఆదరణ పెరుగుతుందని సభ్యత్వ నమోదు కోసం ప్రజలు ఎగబడుతున్నారని ఆయన అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి మొత్తంలో సత్తా చాటుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రతి గ్రామంలో సర్పంచులు ఎంపిటిసిలు జడ్పిటిసి బిజెపి పార్టీ గెలిచే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గం లో బిజెపి పార్టీని తిరుగులేని శక్తిగా మారుస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కో కన్వీనర్ మరాఠీ అశోక్ కుమార్ మండల ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి రూరల్ కన్వీనర్ చిన్న మల్లేష్ మండల నాయకులు విజయ్ రామ్, మీసాల అశోక్ గౌడ్, ఊగు రవి, కావలి గణేష్ పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార వారోత్సవం



నార్పల **సెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ :** మండల కేంద్రంలోని ఉయ్యాలకుంట కాలనీలోని అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార వారోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహార ప్రాధాన్యతను, రక్తహీనత పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త శ్రీదేవి, భారతి, రామాంజి నమ్మ, లలితమ్మ, వెంకటలక్ష్మి, గుల్జార్ భాను పాల్గొన్నారు.

## ముంపు ప్రాంత ప్రజలకు న్యాయం చేస్తాం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



వేలేరుపాడు **సెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా ఎలేరుపాడు మండలం నిర్వాసితుల కష్టాలు వర్ణనాతీతం అని తొందరలోనే మీ అందరి కష్టాలు తీరిపోతాయి అని పోలవరం నియోజక వర్గ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు.గురువారం నాడు వేలేరుపాడు మండలంలోని తీరుమలపురం, రేపక గోమ్ము, రుద్రంకోట,గ్రామాలలో పర్యటించారు. తిరుమలపురం గ్రామంలో స్థానిక అధికారులతో కలిసి గొదావరి వరద బాధితులకు 25 కేజీ ల బియ్యం,కందిపప్పు,పంచదార, పామాయిల్, బంగళాదుంపలు, టమాటాలు, పచ్చిమిర్చి, దొండ ,బెండ, వంకాయ వంటి కూరగాయలు పంపిణీ చేయడం జరిగింది.ముంపు ప్రాంతం ప్రజలు ఎమ్మెల్యే కి వారి ప్రధాన సమస్యలు అయిన ఆర్ ఆర్,మరియు ఇళ్ల ప్యాకేజీ,18 సంవత్సరాలు నిండిన వారికి వ్యక్తిగత ప్యాకేజీ ఇవ్వాలని,ప్రతి ఏటా వరదల వచ్చి అనేక ఇబ్బందులు పడుతున్నామని మమల్ని త్వరగా తరలించాలి అని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ను కోరారు.ఆయన బాధితులతో మాట్లాడుతూ మీరంతా నా కుటుంబ సభ్యులు.మీకు కష్టం వస్తె నాకు కూడా వచ్చిన్నట్టే అని మొదటి సారి అసెంబ్లీకి వెళ్లినప్పుడు కూడా పోలవరం నిర్వాసితుల సమస్యలపైనే మాట్లాడను అని మీ అందరికీ న్యాయం చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం ది అని అన్నారు. ఇలా తరచూ గొదావరి వరదలకు బియ్యం కూరగాయలు ఇచ్చి అధికారులు చేతులు దులుపుకుంటున్నారు తప్ప ఏం చేయడం లేదు అని తెలుపగా కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్క అధికారి మీకు అందుబాటులో ఉంటారు.లేకపోతే మీ సమస్యలను డైరెక్ట్ గా నా దృష్టికి తీసుకురండి అని అన్నారు.అందరితో కలిసి మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలు కూడా అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా ఏపీ డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ తన సొంత డబ్బులు మన వేలేరుపాడు లోని ఏడు పంచాయితీలకు లక్ష రూపాయల చొప్పున ఏడు లక్షల కూడా ఇవ్వడం జరిగింది అన్ని నిర్వాసితులకు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమనుగు రవి కుమార్,జిల్లా సంయుక్త కార్యదర్శి మద్దు తేజ, జనసేన మండల అధ్యక్షులు గణేశులా ఆదినారాయణ,ప్రధాన కార్యదర్సులు క్రాంతి, సంజయ్, సుధాకర్, మోహన్, శివరామ్, ఆర్డీఓ అద్దయ్య,పిడి ద్వామా రాము,ఏమర్వోలు చెల్లాన్నా దొర,సత్యనారాయణ, ఎస్సై రామారావు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ చౌక్ గణపతి మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించిన- శ్రీ విఘ్నేశ్వర మిత్రమండలి....





రామగుండం **సెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ :** పెద్దపెల్లి జిల్లా రామగుండం మండలం రామగుండం పట్టణంలోని ఏ కాలనీ రామగుండం నందు గణేష్ నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా'గురువారం శ్రీ విఘ్నేశ్వర మిత్ర మండలి ఆధ్వర్యంలో మహ అన్నదానం' (బిక్ష) కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కౌశికలత-హరి, కమిటీ సభ్యులు జాగటి శ్రీకాంత్ కుమార్, నూనె రాజేందర్, తోకల రాయమల్లు, పానగంటి రవి చందర్, శ్రావణ్ కుమార్, శంకర్ లింగం, ఒడ్డేపల్లి సురేష్, శంకర్, ముక్కెర శ్రీనివాస్, సాయి చరణ్, అన్వేష్, హనీ, అఖిల్, ప్రణీత్, దీపక్, మింటూ, రాజు, సాయి శేషు,బబ్లు చోటు, పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినారు.ఇట్టి కార్యక్రమం కు సహకరించిన దాతలకు, భక్తులకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపినారు.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై దాడిని ఖండిస్తున్నాం..!! వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి **సెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ :** శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మరియు నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ గుండాలు కౌశిక్ రెడ్డి ఇంటిపై రాళ్లు, కోడి గుడ్లతో దాడి చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం? ఎమ్మెల్యే గాంధీని అతడి అనుచరులను కౌశిక్ రెడ్డి ఇంటి మీదకి వదిలి కౌశిక్ రెడ్డిని మాత్రం హౌస్ అరెస్ట్ చెయ్యటం ఏంటి?? హౌస్ అరెస్ట్ లో ఉన్న కౌశిక్ రెడ్డి మీదకి కాంగ్రెస్ గుండాలు వెళ్ళటం గేట్లు, గోడ దూకి మరి దాడికి పాల్పడటం ఏంటి? ఈ దాడికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి. దాడి చేసిన గాంధీని, అతని అనుచరులను వెంటనే అరెస్టు చేయాలి.

## ఆర్టీసీ బస్సులో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రయాణం



వేలేరుపాడు **సెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లావేలేరుపాడు మండలం వరద బాధితులను పరామర్శించి వెళ్తున్న పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కు జంగారెడ్డి గూడెం డిపో బస్ వేలేరుపాడు నుండి జంగారెడ్డి గూడెం వెళ్తుండగా మార్గ మధ్యలో బస్ ఎక్కడం జరిగింది.బస్సులో ఉన్న ప్రయాణికులతో మాట్లాడి బస్ సౌకర్యం ఎలా ఉన్నాయో ప్రయాణీకులను అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా బస్సు సిబ్బందితో కూడా మాట్లాడి వారి పరిస్థితులు తెలుసుకోవడం జరిగింది.ఒక నియోజక వర్గ ఎమ్మెల్యే అయి ఉండి ఇలా కొంత సేపు బస్సులో ప్రయాణించడం ప్రజా సమస్యలు తెలుసుకోవడం చాలా బాగుంది అని ప్రజలు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పని తీరు పై ప్రసంశలు కురిపిస్తున్నారు.

## వరద బాధితుల కోసం విరాళాల సేకరణ

నార్పల: **సెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ :** విజయవాడ వరద బాధితుల కోసం అంగన్వాడీ కార్యకర్తలు గురువారం విరాళాలు సేకరించారు. వరద బాధితుల కోసం దాతలు 7510 రూపాయలు ఇచ్చినట్టు అంగన్వాడీ కార్యకర్తలు శ్రీదేవి, భారతి, లలితమ్మ, వెంకటలక్ష్మి, రామాంజనమ్మ, గుల్జార్ భాను తెలిపారు. టిడిపి నాయకులు ఆకుల విజయకుమార్ బాబు 5 వేలు, ఆకుల కిషోర్ బాబు 2 వేలు ఆర్థిక సహాయం చేసినట్టు వారు తెలిపారు.

## తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ .గడ్డం ప్రసాద్ కుమార్ కి ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి**సెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ :** ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ గా నియమించినందుకు షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్, తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

## వైకాపా జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి కి అభినందనల వెల్లువ



నార్పల **సెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ :** వైకాపా నూతన జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డికి గురువారం అభినందనలు వెల్లువెత్తాయి. నార్పల మండలానికి చెందిన వైకాపా సీనియర్ నాయకులు నార్పల సత్యనారాయణ రెడ్డి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డికి పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు. వైకాపా సీనియర్ నాయకులు జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన అనంత వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో వైకాపా నూతనోత్తేజంతో పనిచేస్తుందని తెలిపారు.

# ప్రభుత్వ విద్య పరిరక్షణ కోసం ఉద్యమాలకు సిద్ధం

వెల్దుర్తి (అక్షరం న్యూస్): ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి సోమన్న విద్యార్థులకు పిలుపునిచ్చారు. లివెల్దుర్తి మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన వసతి కల్పించాలి. విద్యా ప్రవేటీకరణ కార్పొరేటీ కర్ణ కాసాయికరణకు వ్యతిరేకంగా ఉద్యమాలకు సిద్ధం కండి. ఏఐఎస్ఎఫ్ వెల్దుర్తి మండల 3 మహాసభలో నాయకుల పిలుపునిచ్చారు. ఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ వెల్దుర్తి మండలో మహాసభ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ మహాసభ మొదటగా స్థానిక ఎమ్మార్వో కార్యాలయం నుంచి పాత బస్టాండ్ మీదుగా జూనియర్ కళాశాల వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం సభ నిర్వహించడం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ కర్నూలు జిల్లా అధ్యక్షులు డి.సోమన్న,ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర సమితి సభ్యులు సిపిఐ మండల కార్యదర్శి టి.కృష్ణ పాల్గొన్నారు. ఈ సభను ఉద్దేశించి వారు మాట్లాడుతూ విద్యా ప్రవేటి కరణ కర్పొరేటీకరణ కాషాయిరణ వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమాలకు సిద్ధం కావాలని లేకపోతే భారత దేశంలో విద్య అందని ద్రాక్షల అవుతాందని వారు అన్నారు. అదేవిధంగా వెల్దుర్తి మండలం లోను విద్యార్థినిలకు సరిపోయే విధంగా మరొక హాస్టల్ ఏర్పాటు చేయాలని హాస్టల్లో విద్యార్థినీలకు వసతి సరిపోక ఇబ్బందులు పడుతున్నారు. నెంబర్ టు






హాస్టల్ ఏర్పాటు చేస్తే విద్యార్థుల చదువులు బాగుంటాయని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా వెల్దుర్తి మండలం కర్నూలు జిల్లాకు సుదూర ప్రాంతం అక్కడి కి విద్యార్థులు ఇంటర్ అయిపోయిన తర్వాత డిగ్రీ చదవాలి అంటే సుదూర ప్రాంతమైన కర్నూల్ కి వెళ్ళవలసి వస్తుందని దీంతో చాలామంది విద్యార్థినిల తల్లిదండ్రులు అంత దూరము అమ్మాయిలను పంపించలేక వారి చదువులను మధ్యలోనే ఆపివేసి వారికి పెళ్లిళ్లు చేస్తున్నారు. దీంతో విద్యార్థినిల చదువు మధ్యలోనే ఆగిపోతుందని విద్యార్థులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొండాల్సిన పరిస్థితి వస్తుంది. కావున వెల్దుర్తి మండలం లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసి మేనేజ్మెంట్ హాస్టల్ లను ఏర్పాటు చేస్తే పక్కన ఉన్నటువంటి క్రిష్ణగిరి మండలంలోని చాలామంది విద్యార్థులు కూడా ఇక్కడే చేరి విద్యను అభ్యసించే అవకాశం ఉంటుంది. రెండు మండలాలకు కలిసి వెల్దుర్తిలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.అదేవిధంగా ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆ విధంగా అడుగులు వెయ్యాలి పెండింగ్లో ఉన్నటువంటి మెస్ బిల్లులను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.లేని పరిస్థితులలో విద్యార్థులు పెద్ద ఎత్తున ఉద్యమాలకు పూనుకుంటారని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి చిన్న మాదులు, ఏఐఎస్ఎఫ్ మాజీ మండల కార్యదర్శి హరికృష్ణ, ఏఐఎస్ఎఫ్ మండల నాయకు ు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నిక చేయడం జరిగినది మండల అధ్యక్షుడిగా .సదానందు మండల ఉపాధ్యక్షులుగా లి1. టి.వెంకటేష్ 2. బి.జే.రాజేంద్ర 3. కే.చరణ్లి మండల ప్రధాన కార్యదర్శిగా వై.సురేంద్ర యాదవ్, మండల సహాయ కార్య దర్శులుగాసి. అశోక్ కుమార్,.జునైట్ ఇర్ఫాన్,డి.వరుణ్, ుండల కోశాధికారిగా ఎంమోహన్, వీరితోపాటు మండల కార్యవర్గ న్ని ఎన్నిక చేయడం జరిగినది. అదే విధంగా ఏఐఎస్ఎఫ్ మండల అమ్మాయిల కమిటీని కూడా ఎన్నిక చేయటం జరిగినది. ఏఐఎస్ఎఫ్ వెల్దుర్తి మండల గర్ల్స్ కన్వీనర్ గా బి.గౌతమి, కో కన్వీనర్లుగా, బి.గీతాంజలి, ఆర్.మమత,టి.పెద్ద జయమ్మ,టీ.చిన్న జయమ్మ, వీరితో పాటు మరి కొంతమందిని మండల కమిటీలోకి ఎన్నిక చేయడం జరిగినది.

## మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం



నందలూరు,సెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ : మండల కేంద్రం లోని నందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నాడు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ( ఎస్.జి.ఫ్ ) మండల స్థాయి క్రీడా పోటీలను నందలూరు మండల విద్యా శాఖాధికారులు ఎల్.నాగయ్య, సి.ఆర్ ఆనంతకృష్ణ, ప్రధానోపాధ్యాయుడు ఎన్. శ్రీనివాసులు, స్కూల్ గేమ్స్ మండల కోఆర్డినేటర్ ఎస్. క్రిష్ణయ్య , అసిస్టెంట్ ప్రధానోపాధ్యాయుడు షేక్ రౌఫ్ బాష ప్రారంభించారు. అండర్ 14 మరియు అండర్ 17 విభాగాల్లో విడివిడిగా బాల బాలికలకు కబడ్డీ , ఖో ఖో, వాలీ బాల్ ,షటిల్ తదితర 7 క్రీడల్లో పోటీలు నిర్వహించారు.. ఈ సందర్భంగా వీరు మట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. శుక్రవారం నాడు అరవపల్లె జిల్లా పరిషత్ క్రీడా మైదానంలో మిగిలిన పోటీలు అనగా చెస్, యోగా,అథ్లెటిక్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలం లోని వ్యాయామ ఉపాధ్యాయులు గౌరీ,సరిత,సునీత , సుష్మిత,విశ్వనాథ్,గణేశ్, జగన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మూడవ వార్డు లో అన్నదాన కార్యక్రమం పాల్గొన్న బగాది. అప్పలనాయుడు కుటుంబ సభ్యులు



ఆమదాలవలస సెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ : ఆమదాలవలస మండలం కొర్లకోట గ్రామంలో మూడవ వార్డులో వరసిద్ధి వినాయక పంచమ రాత్రి మహెూత్సవ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీపీ కూన. ప్రమీల మరియు బగాది.అప్పలనాయుడు దంపతులు పాల్గొన్నారు. ఈ అన్నదాన కార్యక్రమానికి భక్తులు తండలుగా కదిలి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి మధ్యన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో బగాది. అప్పలనాయుడు కుటుంబ సభ్యులు, సర్పంచ్ ప్రతినిధి సనపల. అప్పలనాయుడు, ఎంపీటీసీ అన్నెపు. భాస్కరరావు, కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చెవిటికల్లు గ్రామంలో వరద ముంపుకు గురైన పంట పొలాలను పరిశీలించిన ఎం.పి. కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.





ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, సెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ : నీట మునిగిన పంటల గురించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్న ఎం.పి.కేశినేని శివనాథ్,నష్టపోయిన రైతులందరినీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదుకుంటారని తెలిపిన ఎంపీ కేశినేని శివనాథ్,బురద రాజకీయం చేస్తున్న జగన్ కి ఈ సారి ఆ 11 సీట్ల కూడా ఇవ్వటానికి ప్రజలు సిద్ధంగా లేరని తెలిపిన ఎం.పీ కేశినేని శివనాథ్,చెవిటికల్లు గ్రామంలో వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన ఎం.పి.కేశినేని శివనాథ్,కూటమి ప్రభుత్వం నష్టపోయిన రైతన్నను,వరద బాధితులను అన్ని విధాల ఆదుకుంటుంది అని తెలియజేసిన ఎం.పి.కేశినేని శివనాథ్.

## ఎన్టీపీసీ ఆటోనగర్ గణపతి వద్ద ఘనంగా పూజలు అన్నదానం....



రామగుండం సెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ : గణపతి నవరాత్రి ఉత్సవాలను ఎన్టీపీసీ,పరిసర ప్రాంతాల్లోని వినాయక మండపాల వద్ద ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ మేరకు రామగుండం 23వ. డివిజన్ పరిధిలోని ఎన్టీపీసీ ఆటో నగర్ లోని మన విఘ్నేశ్వర మండపంలో గురువారం విగ్రహదాత గద్దల సమ్మయ్య - ఉమారాణి కుమారుడు రాంప్రసాద్ ఆధ్వర్యంలో గణనాథునికి ప్రత్యేక పూజలు



నిర్వహించగా, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫకృద్ధిన్ గణపతిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో విఘ్నేశ్వర యూత్ గద్దల రాంప్రసాద్ కూతురు షర్మిల అల్లుడు హరీష్ రెడ్డి, మనమరాలు నైనిక రెడ్డి, రాజమౌళి, రంజిత్, రాజేష్, రాజేందర్, మహేందర్, శ్రీధర్ శ్రీనివాస్, నరేష్, రాము, సంతు, శ్రీకాంత్ శ్రీధర్, మహేష్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులు ఆర్థిక సాయంతో భోజనశాల వద్ద మౌలిక సదుపాయాలు: 2005బ్యాచ్



రాజవొమ్మంగి,సెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ : భోజనశాల వద్ద చేతులు కంచాలు శుభ్రం చేసుకునేందుకు నేటి విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృశ్యా గురువారం అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో స్థానిక శ్రీ అల్లూరి సీతారామరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులు మధ్యాహ్న భోజనం సమయంలో భోజనశాల ఆవరణలో చేతులు,కంచాలు శుభ్రం చేసుకునేందుకు వీలుగా స్థానిక పాఠశాలలో చదువుకున్న 2004-2005 విద్యా సంవత్సరంలో పదవతరగతి చదువుకొన్న నాటి పూర్వ విద్యార్థులందరూ సుమారు ముప్పైవేల రూపాయలు వ్యయంతో నేటి విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాల మౌలిక వసతుల్లో భాగంగా వాస్ బేసిన్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని 2005 సం? విద్యార్థులు తెలిపారు ఈ పనులను ఆ బ్యాచ్ కు చెందిన స్థానిక పూర్వ విద్యార్థులు ఈగల జ్ఞానేశ్వర్ (జానీ),కూర్మాసుల సూర్యకుమారి,కుప్పా వినోద్ కుమార్ తదితరులు పర్యవేక్షిస్తున్నారు అలాగే రెండు మూడు రోజుల్లో వాస్ బేసిన్స్ పనులు త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో వారితో పాటు చింతలపూడి వీరబాబు,పాపాని బద్రి,కుర్మాసుల శివ ప్రసాద్,గిలాద్ లక్ష్మణ్ ఉన్నారు

## ఘనంగా గణపయ్యకు నిమజ్జనం నికి తరలింపు



నార్పలసెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ : మండల కేంద్రంలోని కోటవీధి నందు ఏర్పాటు చేసిన వినాయకుణ్ణి గురువారం మేళ తాళాలతో ఘనంగా శోభ యాత్ర నిర్వహించారు. ఈ వేడుకను తిలకించడానికి గ్రామస్తులు పెద్ద ఎత్తున్న తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా యువకులు, మహిళలు చేసిన నృత్యాలు ఆకర్షణగా నిలిచాయి. దాదాపు 6 రోజులుగా పూజలు అందుకున్న కోటవీధి గణపయ్యను భక్తి శ్రద్ధలతో నిమజ్జనం చేసి వీడ్కోలు పలికారు.

## తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో నిర్ణయాలు తీసుకుంటూ, సీఎం రేవంత్ రెడ్డి...



వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ : తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమం కోసం త్వరితగతిన అమలు చేస్తోన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పాత్రికేయులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి ని ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తోన్న తెలుగు జర్నలిస్టుల ప్రతినిధి బృందం కలిశారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్ వంటి కీలక సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి శ్రద్ధతో చొరవ తీసుకోవడం అభినందనీయమని మీడియా ప్రతినిధులు అన్నారు. దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న సమస్యలను తీర్చడంతోపాటు తెలంగాణ మీడియా అకాడమీకి రూ.10 కోట్లు ప్రకటించడం జర్నలిస్టు సంక్షేమం పట్ల ప్రజా ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, నిజమైన జర్నలిస్టుల సంక్షేమాన్ని పరిరక్షిస్తామని పునరుద్ఘాటించారు. జర్నలిస్టుల సంక్షేమం, భద్రత కోసం తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వ్యవస్థల పట్ల ప్రజల్లో విశ్వాసం పెంపొందించడానికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని, నిజమైన జర్నలిస్టులు వ్యవస్థలో భాగమేనని అన్నారు. సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరిస్తూ, జర్నలిజం విలువలకు కట్టుబడి పనిచేసే వారికి తమ సహకారం ఎప్పుడూ ఉంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు....

## కోటిపల్లి మండలం లోని వివిధ పాఠశాల 15 మంది కి ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం కార్యక్రమం



వికారాబాద్ జిల్లా కోట్పల్లి సెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ : వికారాబాద్ జిల్లా పరిధిలోని మోమిన్ పెట్ మండలం లోని వివిధ పాఠశాలలో విద్యను అందించి విద్యార్థులను వారి వారు అనుకున్న లక్ష్యాన్ని చేరేవరకు విద్యార్థులకు భవిష్యత్ అందిస్తున్నటువంటి కోటపల్లి మండలం పరిధిలోని పాఠశాలలో 15 మంది ఉపాధ్యాయులు అవార్డు అందుకున్న శుభ సందర్భంగా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల విద్య అధికారి ఆధ్వర్యంలో ఆయా పాఠశాలలో ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించడమైనది. ఎంఈఓ మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయులు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ విద్యార్థులను ఇట్టవంతులు చేసి వారు అనుకున్న లక్ష్యాన్ని చేరేవరకు అధ్యాపకులు పాటుపడాలని అన్నారు.ప్రతి ఉపాధ్యాయుడు ఓ మంచి లక్ష్యంతో పని చేయాలని ఎంపీడీవో డానియల్ అన్నారు. గురువారం మండల ఎంఈఓ కార్యాలయంలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానించారు. వారిలో పి సునీత మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల జిన్నారం, పి జయ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బీరోలు, డి మల్లేశ్వరి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బుగ్గాపురం, కే నరేష్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల కొత్తపల్లి, కే మౌనిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అన్నాసాగర్, డి యాదమ్మ (ఎస్జిటి) మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల కొత్తపల్లి,



పి నర్సింలు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కరీంపూర్, ఏ లావణ్య ఎన్నారం, బి జ్యోతి జిన్నారం, డి మల్లేశం స్కూల్ అసిస్టెంట్ ఎస్ఎస్ జడ్పీహెచ్ఎస్ కోటపల్లి, రామకృష్ణ గౌడ్ జడ్పీహెచ్ఎస్ బార్వాద్, శ్రీలత సిఆర్టి తెలుగు పండిత్ కోటపల్లి కేజీబీవీ జిల్లాస్థాయిలో ఉత్తమ అవార్డు పొందిన గ్రహీతలు.. కే మాధవి హిందీ పండిత్ కేజీబీవీ కోటపల్లి, ఎస్ బుచ్చిరెడ్డి, ఫాతిమా బేగం జడ్పిహెచ్ఎస్ కోట్పల్లి, ఉమేష్ జడ్.పి.హెచ్.ఎస్ రాంపూర్, బి ఆంజనేయులు నాగసాన్పల్లి వారికి ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్, శ్రీనివాస్ ఎంపీడీవో, డానియాల్ కోట్ పల్లి ఎస్సై స్రవంతి వివిధ పాఠశాలల ఉపాధ్యాయ ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## ఎం జె పి జయగిరి హాస్టల్లో గణేష్ నిమజ్జన వేడుకలు



హసన్ పర్తి మండలంసెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ : హసన్ పర్తి మండల పరిధిలోని జయగిరి గ్రామంలోని తెలంగాణ ఎం జె పి. టీబీసీ.డబ్ల్యూ ఆర్ ఎస్ బాలుర హాస్టల్లో ఈరోజు భగవాన్ గణేష్ నిమజ్జన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ వెంకట ప్రసాద్, రాజకుమార్ ,శ్యామ్ కృష్ణ ,రామ్ రెడ్డి , స్టాఫ్ పిల్లలు ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది.

## ఈనెల 18 నుంచి డిఈఐఈడి పరీక్షలు..!!

### జిల్లా విద్యా అధికారి రేణుకా దేవి..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధిసెప్టెంబర్ 12 జనం రిపోర్టర్ : వికారాబాద్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో సెప్టెంబర్ 18 తేదీ నుండి డిప్లమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరుగుతాయి. 18 నుండి 24వ తేదీ వరకు ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు కొనసాగుతాయని జిల్లా విద్యాశాఖ అధికారిని రేణుకా దేవి తెలియజేశారు. వికారాబాద్ జిల్లాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాయ్స్ వికారాబాద్ పాఠశాలలో సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగింది. మిగతా వివరాల కోసం ఏసీజీ రామ్ రెడ్డి ని సంప్రదించాలని సూచించారు

## ఆర్ఆర్ఆర్ నిర్మాణంతో మారనున్న గజ్వేల్ డివిజన్ దశదిశ

-ఐదు మండలాల గుండా త్రిబుల్ఆర్

-జిల్లాలో 953 ఎకరాల భూసేకరణ

-ఏడాది చివరి నాటికి శంకుస్థాపనకు యోచన

గజ్వేల్, సెప్టెంబరు 11 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్మించ తలపెట్టిన రీజనల్ రింగ్ రోడ్డు(ఆర్ఆర్ఆర్)తో సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్ డివిజన్ దశదిశ మారనుంది. హైదరాబాద్ మహానగరానికి చేరువలో ఉన్న గజ్వేల్ డివిజన్కు ఆర్ఆర్ఆర్ నిర్మాణం మరో మణిహారం కానున్నది. ఔటర్ రింగ్ రోడ్డుకు 30 నుంచి 40 కిలోమీటర్ల దూరంలో రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి గ్రీన్సిగ్నల్ వచ్చింది. మూడు అలైన్మెంట్లను పరిశీలించిన ప్రభుత్వం 158.6 కిలోమీటర్ల విస్తీర్ణం గల ఉత్తరభాగం రీజనల్ రింగ్ రోడ్డుకు అనుమతులిచ్చారు. గతంలో భారత్ మాల పరియోజన పథకం కింద ఆర్ఆర్ఆర్ను నిర్మించాలనుకోగా, దీనిని నిలిపివేసినందున ఎన్హెచ్ఏఐ ఆధ్వర్యంలో గ్రీన్ఫీల్డ్ హైవేగా అభివృద్ధి చేయనున్నారు. ఇప్పటికే గజ్వేల్లో పీడీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసి, ఆర్ఆర్ఆర్ ఉత్తరభాగానికి 161ఏఏ నంబర్ను కేటాయించింది.

17 గ్రామాల మీదుగా ..

గజ్వేల్ డివిజన్ పరిధిలోని రాయపోల్, వర్గల్, గజ్వేల్, మర్కుక్, జగదేవ్పూర్ మండలాల పరిధి నుంచి ఆర్ఆర్ఆర్ వెళ్లనుంది. ఐదు మండలాల పరిధిలో 17 గ్రామాల గుండా నిర్మించనున్నారు. దీనికి అవసరమైన 953 ఎకరాల భూమిని సేకరించనున్నారు. ఆర్ఆర్ఆర్ సంబంధించిన సర్వే పూర్తి చేసి, భూములు కోల్పోతున్న రైతులతో పలుమార్లు చర్చించారు. ఈ ఏడాది చివరినాటికి శంకుస్థాపన చేయాలని లక్ష్యంగా పెట్టుకొని ప్రభుత్వం పని చేస్తున్నది. ఒక్కసారి భూసేకరణ పూర్తయితే రెండు ఏళ్లలో రీజనల్ రింగ్ రోడ్డు పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయని నేషనల్ హైవే అథారిటీ అధికారులు చెబుతున్నారు.

గ్రీన్ఫీల్డ్ హైవే

గ్రీన్ఫీల్డ్ హైవే కావడంతో ఎక్కడైనా కట్టడాలు, పరిశ్రమలు, ఏవైనా ఉంటే పొలాల గుండా, అడవుల గుండా రోడ్డు నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ప్రజ్ఞాపూర్లో రాణే పరిశ్రమ రోడ్డుకు అడ్డంగా ఉండడంతో ఒకవైపు రింగును అడ్జస్ట్ చేసి నిర్మించనున్నారు. గజ్వేల్ అర్బన్పార్క్ గుండా నిర్మాణాన్ని చేపట్టనున్నారు. దీంతో అర్బన్పార్క్ రూపురేఖలను మార్చుకోనుంది. అర్బన్పార్కు భూములకు బదులుగా ములుగు జిల్లాలో అటవీశాఖకు ప్రభుత్వం భూమిని కేటాయించింది. గతంలో మల్లన్నసాగర్ భూనిర్వాసితులకు కేటాయించిన ప్లాట్ల నుంచి ఆర్ఆర్ఆర్ అలైన్మెంట్ వెళ్లడంతో ఆ ప్లాట్లను అధికారులు రద్దు చేశారు. జిల్లాలో రాజీవ్ రహదారి, చిట్యాల-సంగారెడ్డి మార్గం, మనోహరాబాద్-గజ్వేల్ రైల్వేమార్గం తగలనన్నాయి. వీటి పరిధిలో క్రాసింగ్(ఆర్వోబీ, ఆర్యూబీ)లను ఏర్పాటు చేయనున్నారు. సర్వీస్ రోడ్డు లేకుండా నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు తెలిసింది.

భూముల మార్కెట్ విలువ పెంపు

జిల్లాలో ఆర్ఆర్ఆర్ వెళ్తున్న భూముల విలువలను ప్రభుత్వం రెట్టింపు చేసింది. రైతులకు నష్టం జరుగకుండా నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వం భావిస్తుంది. ఈ క్రమంలోనే గజ్వేల్ సబ్రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలోని రాయపోల్ మండలం బేగంపేట్లో ఎకరం భూమి విలువ రూ.2,62,500 ఉండగా రూ.5,82,750కి పెంచారు. ఎల్కల్లో ధర రూ.2,25,000 ఉండగా రూ.4,99,500లకు పెంచారు. గజ్వేల్ మండలం బంగ్లావెంకటాపూర్లో రూ.3,37,500 ఉండగా రూ.8,30,250కు పెంచారు. గజ్వేల్ మండలం మక్తామాసాన్పల్లిలో రూ.3,37,500 ఉండగా రూ.8,30,250కు పెంచారు. ముట్రాజ్పల్లిలో రూ.6,75,500 ఉండగా రూ.14,98,500 వరకు పెంచారు. ప్రజ్ఞాపూర్ పరిధిలో రూ.7,87,500 ఉండగా పలు సర్వే నంబర్లలో రూ.17,48,250.. మరికొన్ని సర్వే నంబర్లలో రూ.22,05,000 దాకా పెంచారు.

# వర్షాలు తగ్గాయ్.. ఇండ్లల్లోకి పాములొస్తున్నాయ్.. జాగ్రత్త!



సుమారు రెండు వారాల పాటు రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపి లేని వర్షాలతో తడిసి ముద్దైన ప్రజలకు ఇప్పుడు తదనంతర సమస్యలతో కొత్త తలనొప్పులు ఎదురవుతున్నాయి. గ్రామాలలో అపరిశుభ్రత కారణంగా విషజ్వరాలు విపరీతంగా ప్రబలుతున్నాయి. హైదరాబాద్ కూడా ఇందుకు మినహాయింపేమీ కాదు. ఏ దవాఖానాలో చూసిన జ్వరాలతో బాధపడుతున్న జనమే బారులు తీరుతూ కనిపిస్తున్నారు. జ్వరాలకు తోడు తాజాగా నగరవాసులకు మరో భయం పట్టుకుంది. ఇప్పటికే వీధి కుక్కల వీరవిహారంతో సతమతమవుతున్న జంట నగరవాసులను ఇప్పుడు పాములు భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత హైదరాబాద్‌లో పాములు సంచారం అధికమవుతోంది. ఆగస్టు 31 నుంచి ఈనెల 9 దాకా నగరంలో ఓ స్వచ్ఛంద సంస్థ 278 పాములను పట్టుకుందంటే సర్పరాజుల సంచారం ఏ మేరకు ఉందో అర్థం చేసుకోవచ్చు. హైదరాబాద్‌లోని ఫ్రెండ్స్ ఆఫ్ స్నేక్స్ సొసైటీ జనరల్ సెక్రటరీ అవినాశ్ విశ్వనాథన్ తెలిపిన వివరాల ప్రకారం.. గత వారం రోజుల్లోనే నగరంలోని పలు ప్రాంతాలలో తమ వాలంటీర్లు 278 పాములను రక్షించినట్టు చెప్పారు. ఈనెల 5, 6, 7 తేదీలలో అయితే ఒక్కో రోజు ఏకంగా 45 నుంచి 50 పాములను పట్టుకున్నట్టు చెప్పారు. నగరంలోని సైనిక్‌పురి, అల్మాస్‌గుడ, తిరుమలగిరి, హబ్సిగూడ, అంబర్‌పేట, మల్కాజిగిరి, నాగోల్, నిజాంపేట్, అల్వాల్, హయత్‌నగర్, మీర్‌పేట్, జూబ్లీహిల్స్ వంటి ఏరియాల నుంచి తమకు ఎక్కువ కాల్స్ వస్తున్నట్టు విశ్వనాథన్ చెప్పారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత గత మూడు నాలుగు రోజులుగా సూర్యుని రాకతో నగర ప్రజలు ఆ వెచ్చటి కిరణాలకు కాస్త స్వాంతన పొందుతున్నారు. మనుష్యుల మాదిరిగానే పాములు కూడా ఎండ వేడిమి కోసం బొరియలు, చెట్ల పొదలు, పాత ఇంటి గోడల నుంచి వెచ్చదనం కోసం బయటకు వస్తున్నాయని ఉస్మానియా యూనివర్సిటీలో జువాలజీ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న శ్రీనివాసులు తెలిపారు. 'సూర్యరశ్మి లేనప్పుడు పాములు నిద్రావస్థలో ఉంటాయి. వర్షం కురిసిన తర్వాత సూర్యుడు రాగానే మళ్లీ అవి వెచ్చదనం కోసం వాటి నుంచి బయటకు వస్తాయి' అని ఆయన అన్నారు. వరదల కారణంగా బొరియల్లోకి నీళ్లు రావడంతో పాములు అక్కడ ఉండటానికి ఇష్టపడవని, డ్రై ఏరియాలలో ఎక్కువ సంచరిస్తాయిని నిపుణులు చెబుతున్నారు. చెట్లు, పడావుబడ్డ ఇండ్ల పక్కన నివాసాలు ఉంటున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు కోరుతున్నారు.

# బోట్లు తొలగింపులో అనుభవం ఉన్న అబ్బులును తీసుకొస్తున్నాం



ఎన్టీఆర్ జిల్లా, సెప్టెంబర్ 12: ప్రకాశం బ్యారేజ్ వద్ద బోట్ల తొలగింపు ప్రక్రియ రెండు రోజుల నుంచి కొనసాగుతోందని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. బోట్స్ కెపాసిటీ 120 టన్నులు కంటే ఎక్కువ ఉన్న కారణంగా లిఫ్ట్ చేయడం కష్టంగా మారిందన్నారు. కట్ చేస్తే 50% వెయిట్ తగ్గుతుందని.. అప్పుడు బోటు పైకి లాగవచ్చన్నారు. బోట్లకు మూడు లేయర్స్ ఉన్న కారణంగా కట్ చేయడం చాలా ఇబ్బందిగా మారిందన్నారు.

**ప్రకాశం జిల్లా వైసీపీలో కలకలం.. జనసేనలోకి కీలకనేత..**

కాకినాడ నుంచి బోట్లు తొలగింపులో అనుభవం ఉన్న అబ్బులుని తీసుకొస్తున్నామని తెలిపారు. సాయంత్రం నుంచి ఆయన కూడా తనదైన మార్గంలో బోట్లు తొలగింపు ప్రక్రియను ప్రారంభిస్తామని చెప్పారు. లోకల్‌గా ఉన్న బోట్స్‌ను కూడా ఉపయోగించి బోట్స్‌ను తొలగింపు కార్యక్రమం చేపడతామన్నారు. సాయంత్రానికి ఒక బోటు తొలగింపుపై ఒక స్పష్టత వచ్చిందని.. ఇప్పుడు కొట్టుకొచ్చిన బోట్స్ గతంలో కొట్టుకొచ్చిన బోటు కంటే రెండింతలు ఎక్కువగా ఉందని తెలిపారు. స్కూబా డైవర్స్ 24 గంటలు కష్టపడి అండర్ వాటర్‌లో కటింగ్ చేస్తున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. కాగా... ప్రకాశం బ్యారేజీ వద్ద ఇరుక్కుపోయిన బోట్ల తొలగింపునకు జలవనరుల శాఖ అధికారులు అండర్ వాటర్ ఆపరేషన్ ప్రక్రియ మూడు రోజులుగా కొనసాగుతోంది. అండర్ వాటర్ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. 12 అడుగుల నీటి లోపలకు వెళ్లి పడవలను స్కూబా టీం కత్తిరిస్తోంది. ఒక్కొక్క పడవ 40 టన్నుల బరువు ఉండడంతో కట్ చేసేందుకు సిబ్బంది నానా తంటాలు పడుతున్నారు. ఈ రోజు సాయంత్రానికి పొడవైన ముక్కలు ముక్కలుగా చేసి పైకి తీసే అవకాశం ఉంది. ఈ బోట్ల తొలగింపునకు ముందే ఇంజనీర్లు నాలుగు ప్లాన్లను రూపొందించుకున్నారు. అందులో మొదటి ప్లాన్ అయిన.. క్రేన్ల సాయంతో పైకి తీసే ప్రయత్నం విఫలమైంది. దీంతో తదుపరి చర్యలపై సమాలోచన చేశారు. చివరికి నాలుగో ప్లాన్‌గా ఉన్న అండర్ వాటర్ ఆపరేషన్ మేలు అనే నిర్ణయానికి వచ్చారు. ఈ ప్లాన్ అమలుకు గానను.. విశాఖపట్నం నుంచి సీ లయన్ ఆఫ్‌షోర్ డైవింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నుంచి నిపుణులను రప్పించారు. కంపెనీ ప్రతినిధి సూర్య అక్షిత్ ఆధ్వర్యంలో ఎనిమిది మంది డైవర్లు బుధవారం ప్రకాశం బ్యారేజీ వద్దకు చేరుకుని బోట్ల తొలగింపునకు శ్రీకారం చుట్టారు. వాస్తవానికి బెకమ్ కంపెనీకి సంబంధించిన ప్రాజెక్టు వర్కులను సీ లయన్ చేస్తుంటుంది కాబట్టి అండర్ వాటర్ ఆపరేషన్‌ను ఈ రెండు సంస్థలు సంయుక్తంగా చేపట్టాయి. ఈ సంస్థ నుంచి వచ్చిన నిపుణులు ముందుగా బోట్ల వద్ద సర్వే చేశారు.

# ఈ-పంట.. రీ సర్వే తంటా!

- మెళియాపుట్టిలో ఈ-క్రాప్ నమోదు
- కానరాని ఎల్‌పీ నెంబర్లు
- వ్యవసాయ, రెవెన్యూశాఖల మధ్య సమన్వయలోపం
- సమస్య పరిష్కరించని వీఆర్వోలు
- పట్టించుకోని ఉన్నతాధికారులు

మెళియాపుట్టి మండలం జలగలింగుపురానికి చెందిన నడిమింది సోమేశ్వరావుకు 70 సెంట్ల భూమి పట్టా ఉంది. భూమి సాగు చేస్తున్నా.. మడుల సంఖ్య (ఎల్‌పీ నెంబర్) కనిపించక ఈ-క్రాప్ నమోదు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ-క్రాప్ నమోదుకు గడువు సమీపిస్తోందని.. అధికారుల చుట్టూ తిరుగుతున్నా సమస్య పరిష్కారం కావడం లేదని వాపోతున్నారు. మెళియాపుట్టి మండల పరశురాంపురం పంచాయతీ బెల్లిపాడు గ్రామానికి చెందిన పాలక దాలమ్మదీ ఇదే సమస్య. ఎల్‌పీ నెంబర్ లేక ఈ క్రాప్ నమోదు కావడం లేదు. జిల్లాలో ఈ-క్రాప్(పంట) నమోదు ప్రక్రియ సక్రమంగా సాగడం లేదు. ప్రకృతి విపత్తుల సమయంలో పంటలు దెబ్బతినే రైతులను ఆదుకునేందుకుగానూ ప్రభుత్వం ఈ-క్రాప్ నమోదు ప్రక్రియకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ నెల 15లోగా నమోదు పూర్తిచేయాలని లక్ష్యం విధించగా.. గడువులోగా ప్రక్రియ పూర్తయ్యే పరిస్థితి కనిపించడం లేదు. వ్యవసాయ, రెవెన్యూశాఖల మధ్య సమన్వయ లోపం రైతులకు శాపంగా మారింది. గ్రామ రెవెన్యూ అధికారుల అలసత్వంతో కొందరు రైతులు ప?థకాలకు దూరమయ్యే పరిస్థితి కనిపిస్తుంది. వైసీపీ పాలనలో భూముల రీసర్వే పూర్తయిన గ్రామాల్లో నలుగురు, ఐదుగురు రైతులకు కలిపి ఒకే ఎల్‌పీ నెంబర్(మడుల సంఖ్య) కేటాయించారు. కాగా కొన్ని గ్రామాల్లో ఎల్‌పీ నెంబరు కనిపించకపోవడంతో పంట నమోదు కావడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. లాగిన్ ద్వారా సమస్య పరిష్కరించేందుకు వీలున్నా వీఆర్వోలు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఇటీవల సాధారణ బదిలీలు జరగనుండడంతో తమకెందుకులే అన్న చందంగా వీఆర్వోలు వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు.


### జిల్లాలో ఇదీ పరిస్థితి

జిల్లాలో ఈ ఏడాది 3.41లక్షల ఎకరాల్లో 2,36,791 మంది రైతులు వరి సాగు చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. జాయింట్ ఎల్‌పీ నెంబరు 59,153 ఉండగా, ఖాతా నెంబర్లు 1,64,143 ఉన్నాయి. రెవెన్యూ, వ్యవసాయశాఖ అధికారులు కలిసి సర్వే చేసి.. 1,11369 మంది రైతుల ఈ-క్రాప్ నమోదు చేశారు. ఇంకా 52,774 మంది ఎల్‌పీ నెంబర్లు సక్రమంగా లేక ఈ-క్రాప్ నమోదుకాని పరిస్థితి నెలకొంది. వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయలోపంతో ఈ సమస్య పరిష్కారానికి చొరవ చూపడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనల ప్రకారం రైతుసేవా కేంద్రంలో రైతుల ఆధార్, ఫోన్ నెంబర్‌తోపాటు పంట రకం, విస్తీర్ణం, సర్వే నెంబర్, పాస్‌పుస్తకం వివరాలను సమర్పించాలి. దీనిద్వారా భూమి జియో పెన్సింగ్ అవుతుంది. వ్యవసాయ అధికారులు పంట వద్దకు వెళ్లి ఫొటో తీసి ఈ-పంట నమోదు చేస్తారు. వెంటనే రైతుల ఫోన్‌కు సంక్షిప్త సమాచారం వస్తుంది. దాని ఆధారంగా పంట నష్టపరిహారం వర్తిస్తుంది. ఎరువుల కొనుగోలుకు సబ్సిడీ వస్తుంది. పథకాలకు, పంట విక్రయాలకు అవకాశం ఉంటుంది. అలాగే సమస్యలు ఉన్న భూమి దగ్గరకి వీఆర్‌వో రికార్డు ప్రకారం ఏ రైతు పేరుతో ఉందో గుర్తించాలి. దీనికి సర్వేయర్ సర్వే నెంబర్ సరిగ్గా ఉందో లేదో చెప్పాలి. ఆ భూమిలో వేసిన పంట వద్దే సంబంధిత రైతు ఫొటోను వ్యవసాయాధికారి తీసి ఈ-క్రాప్ నమోదు చేయాలి. కానీ ఈ విధానం ఎక్కడా సక్రమంగా సాగడం లేదనే విమర్శలు ఉన్నాయి. వీఆర్వోలు భూముల వద్దకు వెళ్లకుండానే రోడ్లపై ఫొటోలు తీసి అప్‌లోడ్ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో తప్పుడు జాబితాలు నమోదైతే.. విపత్తుల సమయంలో తమకు పరిహారం అందే అవకాశం ఉండదని రైతులు ఆవేదన చెందుతున్నారు.

ఆన్‌లైన్‌లో కనిపించని సర్వేనెంబర్లు

వైసీపీ పాలనలో భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జగనన్న భూ సర్వే పేరిట.. భూములు రీసర్వే చేశారు. ఇందుకోసం రూ.కోట్లు ఖర్చు పెట్టినా.. సమస్యలు మాత్రం పరిష్కారం కాలేదు.

# జిల్లాకో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలన్న కేసీఆర్ కల సాకారమైంది : హరీశ్‌రావు




కేసీఆర్ మంజూరు చేసిన మరో 4 మెడికల్ కాలేజీలకు కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు లభించడం సంతోషించదగ్గ విషయమని బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు అన్నారు. యాదాద్రి, మెదక్, మహేశ్వరం, కుత్బుల్లాపూర్ సహా గత నెలలో మెడికల్ కాలేజీల అనుమతి పొందిన ములుగు, నర్సంపేట, గద్వాల్, నారాయణపేట్ ప్రాంత ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తాజా అనుమతులతో ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజి ఏర్పాటు చేయాలన్న కేసీఆర్ కల సాకారమైందని హర్షం వ్యక్తం చేశారు. ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీ ఉన్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ అవతరించిందని.. దేశంలోనే రికార్డు నెలకొల్పిందని హరీశ్‌రావు తెలిపారు. ఈ ఏడాదికి సంబంధించి మొత్తం 8 మెడికల్ కాలేజీల ఏర్పాటు కోసం గత కేసీఆర్ ప్రభుత్వం నిధులు, భూ కేటాయింపు, మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన అనుమతులు మంజూరు చేసిందని పేర్కొన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల 8 కాలేజీలకు గాను కేవలం నాలుగు మెడికల్ కాలేజీలకు మాత్రమే గత నెల ఎన్ఎంసీ నుంచి అనుమతులు లభించాయని చెప్పారు. నిబంధనల ప్రకారం మౌలిక వసతుల ఏర్పాటు, బోధనా సిబ్బంది నియామకంలో ప్రభుత్వం విఫలమైందని ఎన్ఎంసీ అనుమతులు నిరాకరించిందని హరీశ్‌రావు తెలిపారు. జరిగిన తప్పును ఆలస్యంగా గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఎన్ఎంసీ నిబంధనల మేరకు అన్ని మౌలిక వసతులు, బోధన సిబ్బందిని సమకూర్చుకుంటామని అనుమతి కోరుతూ కేంద్రానికి అప్పీల్ చేసిందన్నారు. దీన్ని పరిశీలించిన కేంద్రం అప్పీల్ అంగీకరించి, 4 మెడికల్ కాలేజీలకు అనుమతులు ఇవ్వాలని ఎన్ఎంసీకి మార్గనిర్దేశం చేసిందని తెలిపారు. దీంతో ఒక్కో కాలేజీలో 50 ఎంబీబీఎస్ సీట్ల చొప్పున, మొత్తం నాలుగు కాలేజీల్లో 200 సీట్లు ఈ అకడమిక్ ఇయర్ కు అందుబాటులోకి రానున్నాయన్నారు. కొత్త సీట్లతో కలుపుకొని తెలంగాణలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లోనే మొత్తం సీట్ల సంఖ్య 4,090 కు చేరుకుందన్నారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు రాష్ట్రంలో కేవలం 850 ప్రభుత్వ మెడికల్ సీట్లు మాత్రమే ఉంటే ఇప్పుడు ఆ సంఖ్య 4,090 సీట్లకు చేరిందని హరీశ్‌రావు తెలిపారు. అంటే తొమ్మిదేళ్ల కాలంలో 5 రెట్లు పెంచిందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు కలిపి ఏటా పదివేల మందికి పైగా డాక్టర్లను తయారుచేసే రాష్ట్రంగా తెలంగాణ ఎదిగిందని చెప్పారు. సీట్లలో లక్ష జనాభాకు 22 సీట్లతో దేశంలోనే మొదటి స్థానంలో నిలవడం మనందరికీ గర్వకారణమని అన్నారు. సమైక్య రాష్ట్రంలో వైద్యం, వైద్య విద్యలో తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని గుర్తించిన కేసీఆర్ గారు జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. తద్వారా పేద ప్రజల చెంతకే సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని చేరువ చేయడంతో పాటు, తెలంగాణ బిడ్డలు వైద్య విద్య చదివే అవకాశాలను గణనీయంగా పెంచారన్నారు. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా 157 మెడికల్ కాలేజీలను మంజూరు చేస్తే, తెలంగాణకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఒక్కటి కూడా ఇవ్వలేదని తెలిపారు. అయినప్పటికీ రాష్ట్ర సొంత నిధులతోనే కొత్తగా మొత్తం 29 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారన్నారు. అందుకు అనుగుణంగా వేగవంతమైన చర్యలు తీసుకున్నారని చెప్పారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు 70 ఏండ్లలో రెండు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ఏర్పాటు జరిగితే, స్వరాష్ట్రంలో 9 ఏండ్లలో 29 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే సరికొత్త రికార్డు సృష్టించిందని హరీశ్‌రావు గుర్తుచేశారు. ఇది కేసీఆర్ ఘనత, బీఆర్ఎస్ ప్రభుత్వం ఘనత అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం వైద్యారోగ్య రంగంలో విప్లవాత్మకమైన పురోగతి అని అన్నారు. అరవై ఏళ్లలో సాధ్యం కాని అద్భుతాలను దశాబ్ద కాలంలోనే ఆవిష్కరించిందని పేర్కొన్నారు. తెలంగాణ పిల్లలు వైద్య విద్య కోసమని లక్షలు ఖర్చు చేసి.. చైనా, ఉక్రెయిన్, రష్యా, ఫిలిప్పీన్ వంటి దేశాలకు వెళ్లాల్సిన అవసరం లేదని హరీశ్‌రావు తెలిపారు. విద్యార్థులు మాతృ భూమికి, తల్లిదండ్రులకు దూరంగా ఉంటూ అవస్థలు పడాల్సిన అవసరం లేదన్నారు. 'ఒకవైపు ఎంబీబీఎస్ చదవాలనే ఆశ, మరోవైపు అర్థం కాని భాష, దేశం కాని దేశంలో గోస. ఇదంతా ఒకనాడు. కొత్తగా వచ్చిన మెడికల్ కాలేజీలు, లోకల్ రిజర్వేషన్ వల్ల డాక్టర్ చదువాలనుకునే తెలంగాణ విద్యార్థులకు అవకాశాలు పెరిగాయి.' అని హరీశ్‌రావు అన్నారు. వైట్ రెవల్యూషన్, గ్రీన్ రెవల్యూషన్, పింక్ రెవల్యూషన్, బ్లూ రెవల్యూషన్లకు తెలంగాణ నిలయంగా మారిందన్నారు. జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటుతో వైట్ కోట్ రెవల్యూషన్ కు నాంది పలికిందని తెలిపారు. ఇక్కడ ఎంబీబీఎస్ చదివిన వారు రాష్ట్ర ప్రజలకే కాదు.. వివిధ దేశాల్లో వారు సేవలందించబోతున్నారని హరీశ్‌రావు తెలిపారు. తద్వారా తెలంగాణ ఖ్యాతిని దశదిశలా వ్యాపింపజేయబోతున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ వైద్య విద్యకు కేరాఫ్ అడ్రస్‌గా, వైద్య విద్య హబ్‌గా ఎదిగిందని చెప్పేందుకు గర్వ పడుతున్నానని పేర్కొన్నారు. పెరిగిన మెడికల్ సీట్లను రాష్ట్ర విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డాక్టర్ కావాలనే కలను సహకారం చేసుకోవాలని కోరారు. మెడికల్ కాలేజీల నిర్వహణపై ప్రభుత్వం దృష్టి సారించాలని, మౌలిక వసతులు, బోధన సిబ్బంది కొరత లేకుండా చూస్తూ ప్రతి ఏటా ఎన్ఎంసీ అనుమతులు (రెన్యువల్) కొనసాగేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తద్వారా వైద్య విద్యార్థులకు నష్టం కలగకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# హైడ్రా పిడుగు.. బతుకులు చెల్లాచెదురు

**వలవల ఏడ్చిన వలస కూలీలు..**
**విలవిలలాడిన చిన్నారులు**
**ముందస్తు సమాచారం ఇవ్వలే..సామాన్లు సర్దుకోనివ్వలే..**
**బుల్డోజర్లతో బలం చూపింద్రు..**
**గుడిసెలను గుల్లగుల్ల చేసింద్రు..**
**సామాన్లన్నీ ఆగమాగం అయినయ్**
**నిల్వ నీడలేక.. రోడ్డుమీద పడ్డం**
**నిద్రలేదు.. నీళ్లు లేవు ఆకలితో అలమటిస్తున్నం**
**పిల్లల బాధలు చూసి ఏడుస్తున్నం**
**బట్టలనే అడ్డం పెట్టి వంట**
**ఎటు పోవాలో దిక్కుతోచని దుస్థితి**
**కూలీలంటే ఇంత చులకనా..!**
**రేవంత్ సర్కార్‌పై సున్నం చెరువు బుల్డోజర్ బాధితుల ఆవేదన**



'ముందస్తు సమాచారం ఇవ్వలే.. బుల్డోజర్లతో బలం చూపింద్రు.. గుడిసెలను గుల్లగుల్ల చేసింద్రు..సామాన్లన్నీ ఆగమాగం అయినయ్..నిల్వనీడలేక..రోడ్డు మీద పడ్డం..నిద్ర లేదు.. నీళ్లు లేవు.. ఎంతటి కష్టం వచ్చినా.. ఇక్కడే ఉంటాం.. మాకు వేరే దారి లేదు.. ఎక్కడికి వెళ్లినా..వేలల్లో అద్దెలు.. ఇంట్లో వారందరం కష్టపడితే వచ్చేది అంతంత మాత్రమేమా స్వగ్రామానికి వెళ్దామంటే అక్కడ ఏ పని దొరకదు.. వంటలు వండుకుందామంటే సామాన్లు కూడా ధ్వంసమయ్యాయిమా గుడిసెలు కూల్చి..రేవంత్ సర్కారు మా బతుకులను ఆగం చేసింది.. సున్నం చెరువు వద్ద హైడ్రా గుడిసెల కూల్చివేతలతో నిల్వనీడ కోల్పోయిన నిరుపేద కూలీల ఆవేదన ఇది. పొట్టకూటి కోసం వలసవచ్చి.. జీవనం సాగిస్తున్న వారి బతుకులు చెల్లాచెదురయ్యాయి. ఉండేందుకు నీడ లేకపోవడంతో దిక్కుతోచని స్థితిలో గుడిసెలు కూల్చిన చోటే.. ఉంటూ.. దుస్తులు అడ్డంగా పెట్టి.. వంటలు చేసుకుంటూ..పిల్లల ఆకలి తీర్చుతున్న దృశ్యాలు స్థానికుల హృదయాలను పిండేస్తున్నది. గుడిసెవాసుల్లో సీఎం సొంత నియోజకవర్గమైన కొండగల్ కూలీలే అధిక సంఖ్యలో ఉండగా, వారంతా ఇప్పుడు రేవంత్‌పై దుమ్మెత్తిపోస్తున్నారు. తమకు తలదాచుకునేందుకు సర్కారే దారి చూపాలని వేడుకుంటున్నారు. మాదాపూర్‌లోని సున్నం చెరువులో హైడ్రా గుడిసెలను కూల్చివేసింది. ఉన్నపళంగా నీడ లేకుండా చేయడంతో వలస కూలీలంతా ఎటు వెళ్లాలో తోచక.. తమ పిల్లలతో కంటిమీద కునుకు లేకుండా అక్కడే ఉంటున్నారు. దుస్తులు అడ్డం కట్టుకొని వంటలు వండుకుంటున్నారు. పిల్లలను చూసుకుంటున్నారు. రాత్రంతా నిద్ర లేకపోవడంతో కొంతమంది చిన్నారులు అక్కడే ఏర్పాటు చేసుకున్న గణేశ్ మండపంలో నిద్రపోతూ కనిపించారు. హైడ్రా అధికారులు కనీసం ముందస్తు సమాచారం ఇచ్చి నాలుగు రోజులైనా సమయం ఇచ్చి ఉంటే..ఎక్కడికైనా వెళ్లి తలదాచుకునేవాళ్లమని బాధితులు ఆవేదనకు గురవుతున్నారు. 'ఇంటిని అద్దెకు అడిగితే ఒక్కొక్కటీ రూ. 10 నుంచి రూ. 15 వేల వరకు ఉన్నాయి. ఇంట్లో అందరూ కష్టపడితేనే మొత్తం వచ్చే సంపాదన అంతంత మాత్రమే. పిల్లలను చదివించుకుంటూ.. ఎలా బతికేదని' అంటూ బరువెక్కిన గుండెతో విలపిస్తున్నారు. వారి దుస్థితిని చూసిన స్థానికులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. రేవంత్ నియోజకవర్గం కొడంగల్‌కు చెందిన కూలీలే అధిక సంఖ్యలో ఉండగా, 'మా బతుకులు మారుతాయనుకొని రేవంత్‌ను గెలిపించాం.. ఇలా చేస్తాడని అనుకోలే'దంటూ..తమ బాధను వ్యక్తపరుస్తున్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో పేదలకు డబుల్ బెడ్రూంలు అయినా ఇచ్చారు. కానీ రేవంత్ సర్కార్ మాత్రం ఉన్న గుడిసెలు కూల్చి.. మమ్మల్నీ రోడ్డున పడేశారని కన్నీరుపెట్టుకున్నారు. తలదాచుకోవడానికి ప్రభుత్వమే ముందుకు వచ్చి తమకు ఏదైనా దారి చూపించాలంటున్నారు. తమకు వచ్చిన కష్టం పగ వారికి కూడా రాకూడదని కోరుకుంటున్నారు.



### ఇదేనా ప్రజాపాలన..

ప్రజాపాలన పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం పేదల నడ్డివిరుస్తోంది. ఆక్రమణల పేరిట బుల్డోజర్లతో వలస కూలీల జీవితాలను ఆగం చేస్తోంది. సున్నం చెరువు కూల్చివేతల అంశంలో హైడ్రా తీరు కంటే.. పేదల విషయంలో కాంగ్రెస్ వ్యవహరించిన విధానం ఆవేదనకు గురిచేస్తున్నది. అడ్డా కూలీలు, పేదలను సడిసప్పుడు లేకుండా తెల్లవారుజామున కూల్చివేతలతో భయభ్రాంతులకు గురి చేసింది. ఉన్నోళ్లకు నోటీసులు ఇచ్చి.. పేదోళ్లకేమో కనీస సమయం ఇవ్వకుండా.. గుడిసెలను నేలమట్టం చేసి.. నిరుపేదల బతుకులను ఆగం చేసిందంటూ..నగరవాసులు కాంగ్రెస్ సర్కార్‌పై మండిపడుతున్నారు.

### కేసీఆర్ హయాంలో చేతి నిండా పని

'కేసీఆర్ ప్రభుత్వంలో కూలీలకు చేతి నిండా పని ఉండేది. పిల్లలను చదివించుకుంటూ కూలీ పనులు చేసేవాళ్లం. ఇప్పుడున్న పరిస్థితుల్లో పిల్లలను కూడా చదువులు మాన్పించే పరిస్థితి వచ్చింది. సీఎం రేవంత్ మా నియోజకవర్గమే అవ్వడంతో మా బతుకులు మారుతాయని ఓట్లు వేసి గెలిపించాం. కానీ రేవంత్ సర్కార్‌తో పోల్చితే కేసీఆర్ హయాంలోనే పేద ప్రజలు సంతోషంగా ఉన్నారు' అని రేవంత్ సొంత నియోజకవర్గానికి చెందిన కూలీలు నిట్టూర్చారు.

### భార్య పుస్తలతాడు కుదవపెట్టి..

ఏ ఉద్యోగం లేకపోవడంతో మా ఇల్లు పక్కనే ఉన్న వ్యక్తి పదిరోజుల కిందట అతడి భార్య వద్ద పుస్తెల తాడు కుదవబెట్టి వాటర్ ప్లాంట్ పెట్టుకున్నాడు. అతడికి చాలా అప్పులు ఉన్నాయి. ఉద్యోగం వస్తుందని నమ్మకం లేక.. ఏదైనా వ్యాపారం చేయాలనే ఉద్దేశంతో వాటర్ ప్లాంట్ పెట్టుకున్నాడు. నేను వాచ్‌మెన్‌గా ఉన్న బిల్డింగ్‌కు కూడా నోటీసులు ఇచ్చారు.. వారం రోజుల్లో ఖాళీ చేయాలని.. ప్రస్తుతానికి అందులో ఉన్న నాలుగు కుటుంబాలకు చెందిన యజమానులు తాళాలు వేసి వెళ్లారు.

### ఆకలితో అలమటిస్తున్నారు..

సర్కార్ చేసిన నిర్వాకంతో వంట సామాన్లు మొత్తం ధ్వంసమయ్యాయి. వంట వండుకోవడానికి సామాన్లు లేకపోవడంతో పిల్లలకు కనీసం వంట వండి పెట్టలేని పరిస్థితి. రాత్రంతా ఏడుస్తూనే ఆకలితో పడుకున్నారు. పక్కన వారు వంట వండితే అందులో నుంచి పిల్లలను చూసి కాస్త అన్నం పెట్టగా చాలీచాలినంత దానితో సరిపెట్టుకొన్నాం. రాత్రి సరిగా నిద్రలేక వర్షం పడితే ఏడపడుకోవాలో అర్థం కాక ఎప్పుడు వర్షం వస్తుందో అనే భయంతో ఏమి చేయాలో తోచక కంటిమీద కునుకు లేకుండా అలాగే ఉండిపోయాం.

# తెలంగాణలో ఉపఎన్నికలపై టీపీసీసీ చీఫ్ సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12: తెలంగాణలో ఉపఎన్నికలు రాబోతున్నాయంటూ జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ ప్రచారంపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. రాష్ట్రంలో ఉప ఎన్నికలు వచ్చే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఒకవేళ వచ్చినా కాంగ్రెస్ ఖాతాలోనే చేరుతాయని టీపీసీసీ చీఫ్ తేల్చిచెప్పారు. గురువారం ఢిల్లీలో ఏఐసీసీ చీఫ్ ఖర్గేను మహేష్ కుమార్ కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... 60 ఏళ్ళ రాజకీయాల్లో ఉన్న మహానాయకుడు ఏఐసీసీ అధ్యక్షుడిగా ఉన్నారని.. ఖర్గేను కలిసి ఆశీస్సులు తీసుకున్నానని అన్నారు. అన్ని వర్గాలను కలుపుకొని కాంగ్రెస్ బలోపేతానికి పనిచేయాలని ఖర్గే సూచన చేశారన్నారు.

ప్రకాశం జిల్లా వైసీపీలో కలకలం.. జనసేనలోకి కీలకనేత..

కాంగ్రెస్ కార్యకర్త మొదలుకొని సీనియర్ నాయకులను కలుపుకొని వచ్చే ఎన్నికల్లో ఇప్పుడు వచ్చిన స్థానాలకంటే ఎక్కువ సాధించి మళ్ళీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా పనిచేయబోతున్నామన్నారు. మంత్రివర్గ విస్తరణ గురించి సీఎం, ఏఐసీసీ పెద్దలు మాట్లాడారని.. వారే నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. కొత్త కమిటీ ఏర్పాటు అయ్యేంత వరకు పాత కమిటీలు పనిచేస్తాయన్నారు. బాధ్యతలు చేపట్టాక కొత్త కార్యవర్గంపై అధిష్టానంతో చర్చలు జరుపుతానని చెప్పారు. ప్రజలు నమ్మకంతో కాంగ్రెస్‌కు అధికారాన్ని ఇచ్చారని.. సమన్వయంతో పనిచేస్తున్నామని తెలిపారు.

**ఖమ్మంలో కేంద్ర బృందం పర్యటన**




కమిటీల్లో అన్ని సామాజికవర్గాలకు సముచిత ప్రాధాన్యత ఉంటుందన్నారు. పార్టీ ఫిరాయింపులపై హైకోర్టు సమయం ఇచ్చిందని... మరికొంతమంది పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కేటీఆర్ సవాళ్ళను పట్టించుకునే స్థితిలో లేరని... ప్రతిపక్ష పాత్ర ఇస్తే దాన్ని కూడా సమర్థవంతంగా నిర్వహించే స్థితిలో లేరని విమర్శించారు. వర్షాలతో ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే కేసీఆర్, కేటీఆర్ ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. అలాగే అరికపూడి గాంధీ సాంకేతికంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే అని.. సాంకేతికంగా ఆయనకు పీఏసీ చైర్మన్ ఇచ్చామని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.).
Cell:9398156948, REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com